సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
04 శనివారం, మే 2024 పేజీలు: 08

# వైసీపీ ప్రభుత్వంపై రైతుల్లో తీవ్రమైన వ్యతిరేకత

## టీడీపీ కూటమి అభ్యర్థి బీటెక్ రవి



లింగాల. మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం లోని అంబకపల్లి, మురారిచింతల, కోమన్నూతల గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, భార్యలత, కుమారుడు రామ్ రెడ్డి, ముగ్గురు కలిసి మూడు గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అడుగడుగునా తమకు ఘన స్వాగతం పలుకుతున్నారని, తాము తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేస్తామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, వైఎస్ఆర్ పార్టీకి కంచుకోట గా ఉన్న గ్రామాల్లో కూడా మార్పు వచ్చిందని రైతులకు డ్రిప్ పరికరాలు ఇన్సూరెన్స్ వల్ల వైసీపీ ప్రభుత్వం పై రైతుల లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని, మోటార్లకు మీటర్ల అమర్చడానికి బలవంతంగా సంతకాలు చేపించుకున్నారని, మురారిచింతల గ్రామాన్ని ఎంపీ అవినాష్ రెడ్డి దత్తత తీసుకుని చెరువు మరియు డ్రైనేజీ చేస్తామని హామీ ఇచ్చారని దానిలో 5శాతం కూడా పూర్తి చేయలేదని అధికారం ఉండి దత్తత తీసుకున్న గ్రామంలో కూడా సిమెంట్ రోడ్లు పగలగొట్టి దానిని పరిష్కారం చేయలేదని, వైసీపీ మేనిఫెస్టో వదిలాక వారి నాయకులు

7లో

# టిడిపి పాలనలోని ఉపాధి కూలీలకు న్యాయం

## ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దతిప్ప సముద్రం మండలం రంగసముద్రం పంచాయతీలో శుక్రవారం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి విజయ సంకల్పయాత్ర నిర్వహించారు.తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రజలు డప్పు వాయిద్యాలతో పూలు వెదజల్లుతూ భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాల కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తుపై మన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పొలాలలో రైతులు మరియు ఉపాధి కూలీలు పని దినాలు టిడిపి ప్రభుత్వంలో కూలీలకు వచ్చిన వేతనం ఎలా ఉన్నదని ఇప్పుడున్న ప్రభుత్వంలో కూలీలకు వేతనం ఎలా గిట్టుబాటు అవుతుందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి టీడీపీ జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రాజంపేటలో టిడిపి ప్రజా ప్రచారం అదరహో

**అడుగడుగునా బ్రహ్మరథం**
**భారీగా మద్దతు పలుకుతున్న అన్ని వర్గాలు**
**రోజురోజుకు దూసుకుపోతున్న కూటమి నాయకులు**
**సుగవాసికి పెరుగుతున్న భారీ మద్దతు**
**అందరినీ కలుపుకుపోతూ రాజంపేటకి న్యాయం చేస్తామంటున్న అభ్యర్థి**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి పార్టీకి రోజురోజుకీ మద్దతు పెరిగిపోతుంది. నియోజకవర్గంలోని ఆరు మండలాలలోనూ టిడిపి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అలాగే టిడిపి పార్టీలోకి వలసలు కూడా జోరుగా ఉండటంతో రాబోయే పది రోజులు మరింతగా కష్టపడితే మంచి మెజార్టీతో విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని పలువురు నాయకులు ధీమా చేస్తున్నారు. ముఖ్యంగా టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం తన రాజకీయ అనుభవాన్ని ఈ ఎన్నికల్లో బాగానే ఉపయోగిస్తున్నారు. తక్కువ మాట్లాడడం, ఎక్కువగా పని చేసుకుని పోవడం అనే పద్ధతిని అనుసరిస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో ఈయనను చూస్తే ఇట్టే అర్థమవుతుంది. టిడిపికి అవసరం అనుకున్న ప్రతి నాయకుడిని కలుస్తూ, ప్రతి కార్యకర్తకు భరోసా ఇస్తూ, తాను గెలిస్తే రాజంపేట నియోజకవర్గం ఏమి చేస్తానో, ఏమి చేయగలను స్పష్టంగా వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తుండడంతో ప్రజలలో కూడా టిడిపి ప్రచారానికి మంచి స్పందన లభిస్తుంది. అలాగే రాజంపేట నియోజకవర్గంలో బిజెపి

4లో



## రైల్వే కోడూరులో మొదలైన

# 'బత్యాల' మార్క్

**నియోజకవర్గం పై స్పెషల్ నజర్...**
**ఆఖరు 10రోజులలో మారనున్న ముఖ చిత్రం**
**జోరుగా నాయకుల వ్యూహాలు**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఆఖరు 10 రోజులలో రాజకీయ ముఖచిత్రం వేగంగా మారనుంది. ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట టిడిపి ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు రైల్వేకోడూరు నియోజకవర్గంలో యాక్టివ్ కావడంతో మొదటి రోజు నుండే తన మార్కు చూపిస్తున్నారు. శుక్రవారం పెనగలూరు మండలంలో వంద కుటుంబాలను టిడిపిలోకి చేర్చిన ఆయన రైల్వేకోడూరు మండలం, పెనగలూరు మండలం తో పాటు, పుల్లంపేట మండలం పై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. కేవలం పోలింగ్ కు పది రోజులే ఉండడంతో బత్యాల రాక టిడిపిలో జోష్ నింపగా ఆయన పనితీరు తెలిసిన వైసీపీలో మాత్రం జాగ్రత్తలు చోటుచేసుకుంటున్నాయి. బత్యాలకు రైల్వే కోడూరు నియోజకవర్గంలో అన్ని మండలాలలో ప్రత్యేక అనుచరణ గణంతో పాటు పరిచయాలు భారీగానే ఉన్నాయి. ప్రస్తుతం రాజంపేట ఇన్చార్జిగా ఉన్న కొద్ది కాలంగా రాజంపేట టికెట్ దక్కలేదని అసంతృప్తితో ఉన్న ఆయన ఎట్టకేలకు రైల్వే కోడూరు లో కూటమి విజయానికి ముందడుగు వేయడంతో కార్యకర్తల్లో జోష్ కనిపిస్తుంది. ఇప్పటికే ఆ దిశగా చర్యలు చేపట్టిన ఆయన రాబోయే పది రోజులపాటు నియోజకవర్గంలో ప్రత్యేక వ్యూహాలతో వైసిపిని బోల్తా కొట్టించి కూటమి అభ్యర్థిని గెలిపించేలా కార్యాచరణ సిద్ధం చేశారని సమాచారం. వైసీపీకి కంచుకోటలుగా ఉన్న పెనగలూరు, పుల్లంపేట మండలాలపై బత్యాల ప్రత్యేక దృష్టితో పనిచేసేందుకు సిద్ధమవడంతో ఈసారి రైల్వేకోడూరులో ఎన్నికలు హోరాహోరి గా జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం పడుతున్నారు. బత్యాల పనితీరు తెలిసిన చాలామంది పది రోజులలో జరిగే మార్పుల గురించే చర్చించుకుంటున్నారు. ఇప్పటివరకు రైల్వే కోడూరు మండలం కూటమి అనుకూలంగా ఉన్న, పెనగలూరు ,పుల్లంపేట మండలాలలో వైసీపీకి అనుకూలంగా ఉండే అవకాశాలు ఉండడంతో ఎలాగైనా ఈసారి వైసీపీ విజయం సాధిస్తుందని పలువురు ధీమా వ్యక్తం చేస్తున్న సమయంలో బత్యాల ఆ మండలాలలో ప్రత్యేక బాధ్యతలు తీసుకోవడంతో పోటీ రసవత్రంగా మారే అవకాశం కనిపిస్తుంది. మరి చూడాలి ఆఖరి 10 రోజుల్లో బత్యాల తన మార్కు చూపించి ఎలా కూటమి అభ్యర్థిని గెలిపిస్తారో.

# ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గం సీఎం జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలి

**-వైకాపా అధికారంలోకి వస్తేనే ప్రజలందరికీ మేలు జరుగుతుంది**
**-మిథున్ రెడ్డి,నిస్సార్ అహమ్మదులను గెలిపించండి - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రెడ్డి సామాజిక వర్గం అండగా నిలవాలని,అలాగే వైకాపా ఎంపి అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థులు నిస్సార్ అహమ్మద్, పెద్దిరెడ్డి ద్వారకనాద్ రెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బెంగుళూరు రోడ్డులో గల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి ఆత్మీయ సమావేశం జరిగింది. మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్స్ అనిల్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి తట్టి శ్రీనివాసులు రెడ్డి క్రేన్ సహాయంతో ఫైనాపిల్ పండ్లు గజహారంతో ఘనస్వాగతం పలికారు.అలాగే ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, కనుగొండ మద్దిరెడ్డి, జయదేవ్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, అనుషా రెడ్డి, డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి, సాయి శేఖర్ రెడ్డి, బాలగంగాధర్ రెడ్డి, నిమ్మనపల్లి జెసిఎస్ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి,ఆర్బికె చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,కౌన్సిలర్ గిరిజ,

7లో

## నాయి బ్రాహ్మణులు వైఎస్ఆర్సిపి వెంటే

### టి.టి.డి. బోర్డు మెంబెర్ యానాదయ్య



కమలాపురం మేజర్ న్యూస్ వైస్సార్సీపీ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు న్యాయం జరిగిం దని టిటిడి బోర్డు మెంబర్ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిద్దవటం యానాదయ్య అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులు న్యాయమైన కోరికలు అడుగుతే నీ తోకలు కత్తిరిస్తా అంటూ నిప్పులు చెరిగిన చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతా మన్నారు. కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు జగనన్నకు తోడుగా మేమం తా సిద్ధం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో బీసీలకు కులవృత్తికి సంబంధించిన వస్తువులు మాత్రమే పంపిణీ చేస్తూ బీసీలను అనుగదొక్కాడాని కి కానీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించి రాజకీయంగా ప్రోత్సహించారన్నారు. ఆలయాల్లో క్షవర వృత్తి చేసుకునే వారికి ఉద్యోగ భద్రత కల్పించి వారికి ఈ కనీస వేతనం 20,000 ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో 50 వేల క్షవరం షాపుల యజమానులకు ఏడాదికి 50 కోట్లు చేదోడు పథకం అందిస్తూ, 150 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందిస్తు న్నారు. ఈ ఎన్నికల్లో నాయి బ్రాహ్మణులు వైఎస్ఆర్సిపి వెంటే ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎమ్. గురప్ప, నిత్య పూజయ్య, నరసింహ నాయీబ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

## ప్రజలే మా బలం, బలగం

### కడప వైసీపీ ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి



తొండూరు. మేజర్ న్యూస్: రాష్ట్రంలో సంక్షేమం పథకాలు మ మళ్లీ కొనసాగాలంటే మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మో హన్ రెడ్డిని గెలిపించుకోవాలని, జగన్మోహన్ రెడ్డి చెప్పింది చేస్తా డని ఎన్నికల ప్రచారంలో వైకాపా కడప లోక్ సభ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని తొండూరు మండలం మల్లెల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మీ సహాయ సహకా రాలు అంద జేయాలని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీకి జగన్ మోహన్ రెడ్డిని, లోక్ సభకు నన్ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒక్క జగన్ను ఎదుర్కోలేక అన్ని పార్టీలు ఏకమై ఈరోజు కక్షపూరి తంగా అబద్ధపు హామీలు, అబద్దాన్ని పదేపదే చెప్పుతూ నిజం చేయాలని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా యన్నారు. మీ అండ ఉంటే మాకు ఏ పార్టీతో కూటమి అవస రం లేదని, మీరే మా బలం మా బలగం అని అన్నారు. ఈ నెల 13వ తేదిన జరిగే ఎన్ని కల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రవికుమార్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిలోకి 25 కుటుంబాలు చేరిక



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : మండలంలోని కొత్త గంగిరెడ్డి పల్లె పంచాయతీ లోని సోగాలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు రెడ్డి ఆయన అనుచరులతో కలిసి 25 కుటుంబాల వారు శుక్రవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పు త్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలోతెలుగుదేశం పార్టీలో చేరారు. అదేవిధంగా దాసరి పల్లె గ్రామంలో కొన్ని కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పు త్తా నరసింహారెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎస్పీ గంగిరెడ్డి, మహేంద్ర రెడ్డి, నాగమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి జగనన్నకు రెండుకళ్ళు : ఎమ్మెల్యే



చిట్వేలు మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలి మండలం మైలపల్లి పంచాయతీ పరిధిలోని ఎం రాచపల్లి సార్వత్ర ఎన్నికలలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డికి రెండుకళ్ళు వంటివని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలోభాగంగా వైసిపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న5ఏళ్ళ పాలనలో సంక్షే మం, అభివృద్ధిలతో జరిగిన లబ్దిని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. రాజంపేట ఎంపి అభ్యర్థి మిథున్ రెడ్డి,రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొం˘ముట్ల. శ్రీను వాసులును ఫ్యానుగుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి రెండవ సారి ముఖ్యమంత్రిని చేసుకుందామని కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డిప్రజ లకు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాసులు చిట్యాల మండల కన్వీ నర్ శ్రీనివాసులు రెడ్డి సీనియర్ నాయకుడు ఎల్బీ మోహన్ రెడ్డి చిట్వేలి ఉప సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డి, మలిశెట్టి. వెంకటరమణ, లింగం. లక్ష్మీకర్, భాష, రాముడు, శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివరామిరెడ్డి, బాబురెడ్డి, దేవరాజ్, నవీన్, హాజరత్ రెడ్డి, అన్సర్ బాషా, వేదవ్యాస్, రాజేష్ రెడ్డి, శేఖర్ రెడ్డి,తేజ, ప్రభాకర్ యాదవ్, సోషల్ మీడియా హారి, వెంకటరెడ్డి, నరసింహరాజు సుధాకర్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ




ములకలచెరువు,మేజర్ న్యూస్,మే 3: ములకలచెరువు మండలం లోని ముంబై- చెన్నై జాతీయ రహదారి చెక్ పాయింట్ వద్ద శుక్రవారం ఎస్సై తిప్పేస్వామి మరియు ఎస్ ఎస్ టీ, ఎంసీసీ,ఎఫ్ ఎస్ టి, సిబ్బందితో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వచ్చే ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు.ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.ఈ తనిఖీలలో ఏఎస్ఐ భాస్కర్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి

రాజంపేట మేజర్ న్యూస్ : పిఓలు, ఏపీవోలు సెక్టోరియల్ అధికారుల తో పాటు ఎన్నికల సిబ్బందికి ఈవీఎం, వివి పేర్లు పనితీరుపై పూర్తి అవగా హన కలిగి ఉండాలని రాజంపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి టీ.మోహన్ రావు తెలిపారు. శుక్రవారం అన్నమాచార్య బి.ఎడ్ కళాశాలలో సెక్టోరియల్ అధికారులకు ఈవీఎంల పనితీరుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఓలు, ఏపీఓలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికల విధులు పై పలు సూచనలు తెలియజేశారు.

## ఎన్నికల నియమావళి పై ప్రజలకు అవగాహన సదస్సు

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఎన్నికలు ప్రశాంతమైన వాతా వరణంలో జరుపుకోవాలని ఎటువంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపా లకు ఏ ఒక్కరూ పాల్పడవద్దని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామంలో శుక్రవారం స్థానిక నాయకులకు, ప్రజలకు ఏర్పాటు చేసిన ఎన్నికల నియమావళి అవగాహన సదస్సులో డీఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా కానీ, విద్వేషాలను రెచ్చ గొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు కట్టుబడి పని చేయాలన్నారు. యాభై వేలకు మించి నగదు తీసుకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా నగదుకు సంబంధించిన పత్రాలు ఉండాలని లేని పక్షంలో ఆ నగదుని సీజ్ చేస్తామన్నారు. ఎలక్షన్లు సజావుగా జరగడానికి పరిసర ప్రాంతాలు అణువుగా ఉన్నాయా లేదా అన్న విషయంపై పోలింగ్ బూత్ పరిసర ప్రాంతా లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇంటి వద్దే ఓటు హక్కు



పెద్దమండ్యం, మేజర్ న్యూస్, మే3: పెద్దమండ్యం మండలంలో శుక్రవారం ఎన్నికల కమిషన్ వికలాంగులు శాతం90పై ఉన్నా రికి ఇంటి వద్ద ఓటు హక్కు వేసే ప్రక్రియ ప్రవేశ పెట్టింది.ఇందులో భాగంగా మండలంలో 25 మంది వికలాంగులుకు ఇంటి వద్దకు అధికారులు ,వివిధ పార్టీ నాయకులు వెళ్లి ఓటరు ఇష్టం మేరకు వారి కుటుంబ సభ్యులు ఓటు వేయడం జరుతుంది అని ఎన్నికల కమిషన్ తెలిపారు. మండలంలో పెద్దమండ్యం1, ముసలీకుంట3, దిగువపల్లి1, సిగొల్లపల్లి1 రామానాయిక్ తండా1, కలిచెర్ల8, సిద్దవరం 3 శివపురం3, వెళిగల్లు3లో ఉన్నాయి. వీరి వద్ద 4తేదీలోగా అధికారులు వారి ఇంటి వద్దకు వెళ్లి ఓటు వేపిస్తారు, శు క్రవారం మండలంలో 14మంది వికలాంగులు ఓటు హక్కును సద్విని యోగం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ టీము పాల్గొన్నారు.

## చంద్రబాబు రైతుల పక్షపాతి

### టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ రైతాంగానికి ప్రయోజనకరం టిడిపి పాలన అని ప్రొద్దుటూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మం డల పరిధిలోని బొజ్జవారి పల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రైతులకు పెట్టు బడి సహాయం అందించడంతో పాటూ రైతులకు సంక్షేమ పథకాలు అందాలంటే ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఇంచార్జ్ ఛైర్మన్ వి.ఎస్.ముక్తియార్, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఇ.వి.సుధా కర్ రెడ్డి, టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివ, ఈశ్వర్ రెడ్డి, గంగాధర్ యాదవ్ పాల్గొన్నారు.

## వృద్ధుల కష్టాలకు చంద్రబాబు కారణం

### - ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు,మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో పెన్షన్ల కోసం వృద్ధులు పడుతున్న కష్టా లకు చలించిన ఎమ్మెల్యే రాచ మల్లు శివ ప్రసాద్ రెడ్డి ఇందుకు చంద్రబాబు నాయుడు కారణ మని, వృద్ధులకు ఎవరికైనా ఏమై నా జరిగితే అందుకు చంద్రబాబు బాధ్యుడని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే శివ ప్రసాద్ రెడ్డి అన్నారు పట్టణంలోని ఐసిఐసిఐ బ్యాంకు మండుటెండలో పెన్షన్ కోసం పడిగాపులు పడుతున్న వృద్ధులకు మజ్జిగ, మంచినీళ్లు అందించారు. వృద్ధుల తో పాటు ఆయన కూడా రోడ్డు పక్కన కూర్చుని వారితో మాట్లాడి వాటి కష్టాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వృద్ధులు తమ బాధలు ఏకరువు పెట్టారు.రెండు రోజుల నుంచి బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నాం అని, ఆటో లకు రాను పోను 200 రూపాయలు అవుతుందని అయినా ఈ మండుటెండ ల్లో ఇబ్బందులు పడుతున్నామని, కిందటి నెల వరకు ఇంటి వద్దకే వాలంటీర్లు పెన్షన్ తెచ్చి ఇచ్చే వారని ఇప్పుడు తమను తాము ఇబ్బం దులు పడుతున్నా మని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము జగన్ కే ఓటు వేస్తామని తెలి పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇదంతా చంద్రబాబు నాయుడు చేస్తున్నాడని, వృద్ధుల ఉసురు పోసుకుని చంద్రబాబు నాశనం అవుతాడని అన్నారు.

## యువత మద్దతు సుగవాసికే



రాజంపేట మేజర్ న్యూస్ : యువత సంపూర్ణ మద్దతు సుగవాసికే నని టీడీపీ యువ నాయకులు పిడికిటి సంతోష్ అన్నారు. పిడికిటి సంతోష్ చౌదరి, విజయకుమార్ చౌదరి ఆధ్వ ర్యంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పట్టణ యువత శుక్రవారం ఏ బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా సంతోష్ మాట్లాడుతూ కుటమి అభ్యర్థి సుగవాసి అత్యధిక మెజారిటీ తో విజయం సాధించడం థద్యమని అన్నారు. సుగవాసి విజయానికి నియోజక వర్గంలోని ఓటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారని తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఆదరించండి



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఆదరించాలని మైదు కూరు తనయుడు అశోక రెడ్డి బాబ్జి జడ్పిటిసి రామ గోవిందరెడ్డి మండల అధ్యక్షుడు వీరనారా యణరెడ్డి పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్ కోరారు. శుక్రవారం నరసనపల్లి గ్రామం, విరాట్ నగర్ వీరనారాయణపురం వీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని తెలిపారు జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టించామన్నారు బ్రహ్మంగారి మండలంలోని ప్రతి సచివాలయ పరిధిలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు వైయస్సార్ హెడ్ క్లినిక్ అమ్మఒడి వైయస్సార్ ఆసరా విద్యా దేవన చేయూత వసతి దీవెన వంటి పథకాల ద్వారా మహిళ ఖాతాల్లో నేరుగా జమచేసి వారి సంక్షేమానికి కృషి చేశామని తెలిపారు. మాజీ ఎంపీటీసీ పసుపులేటి రామ య్య తన గృహంలో వచ్చిన నాయకులకు శాలువులతో సన్మానించి వారికి విందు ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి భాస్కర్ రెడ్డి సొసైటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి సుదర్శన్ రెడ్డి బద్దెల శ్యాంసుందర్ రెడ్డి జోగయ్య ఉన్నారు.

# ఉరి వేసుకుని సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య



మదనపల్లె మేజర్ న్యూస్ : ఉరి వేసుకుని సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన శుక్రవారం సాయంత్రం మదనపల్లె మండలం లో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి మదనపల్లి తాలూకా సీఐ ఎన్ శేఖర్ కథనం మేరకు.. మండలంలోని వేంపల్లికి చెందిన సతీష్(40) బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. గురువారం బెంగళూరు నుంచి వేంపల్లికి వచ్చిన సతీష్ జీవితంపై విరక్తితో, తను వుంటున్న ఇంటిలోనే ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య విడిపోయి విడాకులు తీసుకోవడం, తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండడంతో ఒంటరి జీవితం పై విరక్తి చెంది సతీష్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోందని సీఐ తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించి పంచనామానంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇంటింటి ప్రచారంలో పుట్టా వెంకటస్వామి యాదవ్



ఖాజీపేట మేజర్ న్యూస్: రాష్ట్రంలో మే 13న జరిగే సార్వత్రిక ఎన్నిక లలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోతే రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఇందుకోసం ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు తెలుగుదేశం నాయకులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కునావారిపల్లె పంచాయతీ పిచ్చపాటిపల్లి గ్రామంలో ఐటిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, మామిల్ల నాగసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ముఖ్యఅతిథిలుగా హాజరైన పుట్టా వెంకటస్వామి యాదవ్, మండల టిడిపి అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేయవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. అనంతరం చంద్ర బాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గంగవరం ఆదినారాయణ రెడ్డి, మామిళ్ళ కృష్ణా రెడ్డి, దాసరి శ్రీనివాసులు, నంద్యాల సుబ్బయ్య, సరిటాల వీరయ్య, గోవింద్ సుబ్బయ్య , శంకర్ రెడ్డి, బాల కొండారెడ్డి,వీరభద్రా రెడ్డి, నాగేష్ కరెంటు వెంకటయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నమండెములో కవాతు

చిన్నమండెం మేజర్ న్యూస ఈ రోజు రాయచోటి రూరల్ తులసీరామ్ తులసీరామ్ అద్వర్యంలో చిన్నమండెం రమేష్ బాబు, సిబ్బంది కేంద్ర బలగలతో చిన్నమండెం టౌన్, చిన్నారసుపల్లి, కేశపురం, బోనమల గ్రామాలలో కవాతు నిర్వహించడం జరిగింది ప్రజలు స్వేచ్ఛయుత వాతా వరణంలో వారి ఓటు హక్కును వినియోగించుకొనుటకు కొరకు పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది అని చిన్నమండెం ఎస్ఐ తెలిపారు.

# పతి గెలుపు కోసం సతి ప్రచారం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపు కోసం ఆయన సతీమణి గుల్నాజ్ బేగం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం రాత్రి 24వ వార్డు పరిధిలోని గాంధీపురం నందు మాజీ కౌన్సిలర్ తలారి రాధమ్మ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గుల్నాజ్ బేగం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్రప్రదేశ్ ను ఆయన ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలో మహిళలకు ఎద్దపీట వేశారన్నారు. గతంలో షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా నియో జక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ రాధమ్మ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని, మహిళలకు పెద్దపీట వేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని కొనియాడారు. ఓ పక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, మరోవైపు అధిక చార్జీల మోతతో సామాన్య ప్రజలను వైకాపా ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తు,ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి,నందిని రాయల్, విజయమ్మ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి నుండి వైఎస్సార్ సీపీలో చేరిక



కాశినాయన మేజర్ న్యూస్ కాశినాయన మండలం వడ్డమాన పంచాయతీ చిన్నాయ పల్లె గ్రామంలో విష్ణు శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నుండి 15 కుటుంబాల వారు కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి , బద్వేలు యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అవినీతి లేని పరిపాలన, గడప వద్దకే సంక్షేమం తీసుకువచ్చిన ఘనత కేవలం మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని, అటువంటి సుపరి పాలన మళ్లీ మనం కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌కి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణా రెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ హనుమంతు రెడ్డి, సీని యర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బి కోడూరు సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రమణారెడ్డి, గ్రామంలో వైసీపీ ముఖ్య నేతలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైయస్ సునీత పర్యటన విజయవంతం చేయండి

జమ్మలమడుగు మేజర్ న్యూస్ నేడు జమ్మలమడుగు నియోజవర్గం మద్దనూరు కొండాపురం నియోజకవర్గంలో డాక్టర్ వైయస్ సునీత విస్తృత పర్యటన నిర్వహిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్తలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి శుక్రవారం బి ఆర్ రెసిడెన్సి లోని పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ సునీత తన ప్రచారాన్ని కొండాపురం మండలం సుగుపంచిపల్లె గ్రామం నుండి ప్రారంభమవుతుందని అక్కడినుండి దత్తాపురం, తాళ్ల పొద్దుటూరు, ఆర్‌ఎస్ కొండాపురం, మీదుగా ముద్దనూరు మండలంలోని బొందల కుంట, బడుగు వారి పల్లి, చిన్నదుద్యాల, ఉప్పలూరు, పెనికలపాడు ,రాజుల గురువాయపల్లె, తిమ్మాపురం, మీదుగా ఆర్టీపీకి చేరుకొని అక్కడ వారి ప్రసంగంతో కార్యక్రమం ముగుస్తుందని ఆయన తెలిపారు.

# అఖండ మెజార్టీతో తెలుగుదేశం పార్టీని ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలి



ఒంటిమిట్ట మేజర్ న్యూస్.03 శాసనసభ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు ఓబులేని. సుబ్బమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం మండల టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకుడు అధిఅతికారి.దినేష్ హాజరయ్యారు. ముందుగా మండల టిడిపి నాయకుల, కార్యకర్తల ఆధ్వర్యంలో మండల టిడిపి సీనియర్ మహిళ నాయకురాలు ఆయనకు స్వాగతం పలికి గ్రామంలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా టిడిపి కార్యకర్తలు ప్రజలతో మాట్లాడుతూ నిర్వహించబోయే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను గెలిపించాలని రాజంపేట నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే సుగవాసి. బాలసుబ్రమణ్యాన్ని తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలంటూ కోరడం జరిగింది. వైసీపీ యొక్క రాక్షస పరిపాలనలో ప్రజలందరూ ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినట్లయితే రాష్ట్రము ఎంతో సస్యశ్యామలంగా ముందంజలో ఉంటుందని అభివృద్ధి సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా గడుపుతారు. రాక్షస పరిపాలన నుంచి విముక్తి పొందుతారన్నారు. ఈ ప్రచారంలో మండల స్థాయి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంగదాల. వెంకటసుబ్బయ్య, డాక్టర్ గాదె. శివకుమార్, మామిళ్ళ. ఈశ్వరయ్య, మోదుగుల. నరసింహులు, తదితర కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

# ఇంటింటి ప్రచారంలో వైసీపీ నాయకులు

కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని రాజుపాలెం పరిధిలో గల గ్రామాలలో జడ్పిటిసి ఆంకన్న గారి గురువిరెడ్డి రాజు పాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు సగిలి సుదర్శన్, మండల జెసిఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మండల అధ్యక్షులు నిర్మల నారాయణ ఉపాధ్యక్షులు అన్నా రెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం ఇంటింటికి తిరిగి జగనన్న సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ఎంపి అభ్యర్థి అవినాష్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధా కు మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి వేయించి గెలిపించాలని అర్థించడం జరిగింది. కార్యక్రమంలో కలసపాడు మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, వైయస్సార్సీపి కార్యకర్తలు గృహ సారథులు ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రచారం జోరుగా నిర్వహించారు.

# విజయజ్యోతి, సునీత సుడిగాలి పర్యటన



బద్వేల్ మేజర్ న్యూస్ : కలసపాడు కాశినాయన పోరు మామిళ్ల బి కోడూర్ బద్వేలు నియో జకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్న దివంగత నేత వైఎస్ వివేకానంద రెడ్డి కూతురు సునీత రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ జ్యోతి శుక్రవారం బూరగ మనపల్లె, రామేశ్వరం, నగలకుంట్ల, వెంకటాపురం, జిల్లెళ్ల, వాసుదేవపురం, చింతలపల్లె, ఇదులపల్లె, కొండుగారిపల్లె, చిన్నాయ పల్లె, అగ్రహారం, ఎల్లోవపల్లె,గానుగపెంట గ్రామాలలో విస్తృతంగా పర్యటించి హస్తం గుర్తుకు విజయ జ్యోతికి షర్మిల రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని సునీత రెడ్డి ,విజయజ్యోతి అభ్యర్తించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అన్వర్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు సుమంత్ కుమార్,బద్వేలు యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు బాషా, సీపీఐ మండల కార్యదర్శి మస్తాన్ ,సీపీఎం మండల కార్యదర్శి భైరవ ,కేశవ,సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలోకి 10 కుటుంబాలు చేరిక**

అచ్యుతరాజు ఆధ్వర్యంలో వెంకటసుబ్బరాజు, రామరాజు, సుబ్రమణ్యం రాజు, సుబ్బరాజు విజయ జ్యోతి దెగ్గర కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ కార్యక్రమం లో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అన్వర్, కాంగ్రెస్ నాయకులు నరసింహా , సుధాకర్ రెడ్డి ,రఘురామిరెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి మాజీ కౌన్సిలర్ జయ లింగారెడ్డి వైసిపి నుండి తెదేపాలో చేరిక



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక మునిసిపల్ 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి, ఆమె భర్త మాజీ కౌన్సిలర్ చింతకుంట జయ లింగా రెడ్డి వారి అనుచరులతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో శుక్రవారం వైసిపి నుండి తెలుగుదేశంపార్టీలో చేరారు. ఈ సందర్భంగా వరదరాజులరెడ్డి మాట్లాడుతూ మొదటి నుండి రాజకీయాల్లో మంచి పేరు సంపాదించుకున్న 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి, ఆమె భర్త చింతకుంట జయ లింగారెడ్డి టిడిపి లో చేరడం ఆనందకరమన్నారు. వీరి చేరికతో 17వ వార్డులో టిడిపి బలం రెట్టింపైందన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి, ఆమె భర్త చింతకుంట జయ లింగారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, మున్సిపల్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైలవరంలో ఎన్డీఏ కూటమి రోడ్ షోకు అపూర్వ స్పందన

### ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : నియోజవర్గంలోని మైలవరం మండలంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి రోడ్ షోకు అపూర్వ స్పందన లభించింది గ్రామ గ్రామాన ప్రజల నీరాజనాల పలికి ఘన స్వాగతం పలికారు శుక్రవారం మైలవరం మండలంలోని 13 గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి ఆది నారాయణరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌పాలనలో అభివృద్ధి జరగక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ ఇబ్బందులు అన్ని పోవాలంటే ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను ఎమ్మెల్యేగా నన్ను ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని గెలిపించాలని రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో నిర్వహించిన గ్రామాలు చిన్నకొమెర్ల పెద్ద కొమెర్ల, తలమంచి పట్నం, వద్దిరాల, దొడియం రామచంద్రయ్య పల్లె, పొన్నం పల్లె, గంగుల నారాయణ పల్లె, తొర్రి వేముల, నార్జం పల్లె, మైలవరం వేపరాల, దొమ్మర నంద్యాల గ్రామాలలో రోడ్ షో నిర్వహించగా ఆ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ఆదినారాయణ అభ్యర్థికి ఘన స్వాగతం పలికి గజమాలలు వేసి పూలతో ఘనస్వాగతం పలికారు. రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీ గెలిపించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ దరిద్రపు పరిపాలనకు స్వస్తి చెప్పాలని అలాగే ఇలాంటి ప్రభుత్వాలను ప్రజలు ఎప్పుడు కోరుకున్న ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతారని అన్నారు చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటే గతంలో ఎన్ని అభివృద్ధి పనులు జరిగాయో అందరికీ తెలిసిందే అలాగే నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్లు సౌకర్యాలు కల్పించి కరెంటు సబ్ స్టేషన్లు ప్రతి ఏరియాలో ఏర్పాటు చేశానని అభివృద్ధిని చూసి ఓటు వేస్తే మల్ల నన్ను ఎమ్మెల్యేగా భూమేష్ రెడ్డిని ఎంపిక గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వీలుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు గ్రామాల నాయకులు ప్రజలు దేవగుడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా విస్తృత ప్రచారం



పెనగలూరు, మేజర్‌న్యూస్ : పెనగలూరు మండలం పేరం వారి పల్లి కాకర్ల వారి పల్లి చుట్టుపక్క గ్రామాల్లో ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా కూటమి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి రూపానంద రెడ్డి, రైల్వే కోడూరు అసెంబ్లీ జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, బిజెపి అసెంబ్లీ ఎన్నికలు ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేమన సతీష్, జనసేన ఎన్నికల జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ అభ్యర్థుల గెలిపిద్దాం, ఈ వారం రోజులు ప్రతి ఒక్కరు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను అలాగే రాష్ట్రంలో అధికారంలోకి వస్తే చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వారు తెలిపారు. ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలే స్వచ్ఛందంగా గ్రామ పొలిమేరకు వచ్చి ఎన్డీఏ అభ్యర్థులకు స్వాగతం పలకడం చూస్తుంటే ప్రభుత్వం అధికారంలోకి రావడం స్పష్టంగా కనబడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ నాయకులు దామోదర్ నాయుడు, పెనిగల్ పార్టీ రామ్మోహన్ నాయుడు, రాజా నాయుడు, కళా చంద్ర, బిజెపి మండల అధ్యక్షులు మల్లికార్జున, బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం, టి హరిప్రసాద్, నాగరాజు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## డీకేటి భూములను అమ్ముకునే హక్కును కల్పించిన సి.ఎం. జగన్

## ఎంపీ మిథున్ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ : 2002 మునుపు డీకేటి పట్టాలి ఇచ్చిన భూములను అమ్ముకునే హక్కును కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. ఆర్డినెన్స్ నెంబర్ 9 మేర 31- 7- 2023, ఫ్రీ ల్యాండ్ చేశారని దీనివల్ల వేల మంది రైతులు తమ భూములను లక్షాధికారులయ్యారు. ఇదే తరహాలో జగనన్న ఇండ్లను కూడా అమ్ముకునే వీలు కల్పించారు. ఒక్కొక్క ఇల్లు 5 లక్షల నుండి 15 లక్షల వరకు లబ్ధిదారులు అమ్ముకునే హక్కును కల్పించారని, జర్నలిస్టులకు 60 శాతం సబ్సిడీతో ఇంటి జాగాలను మంజూరు చేశారని ఈ విధానం 1952 నుండి 2019 వరకు ఉన్న ముఖ్యమంత్రులు ఎవరు ఈ పని చేయలేదని తెలిపారు. రాజంపేట సెగ్మెంట్లో ఉన్న ఏడు నియోజకవర్గాలలో గత పది సంవత్సరాలుగా తిరుగుతూ గ్రామస్తులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలని ప్రతి గ్రామంలో ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటు చేశానని మదనపల్లిలో వైద్య కళాశాలను, కేంద్రీయ విద్యాలయాన్ని, రాయచోటిలో కేంద్ర విద్యాలయాన్ని మంజూరు చేయించానని, పీలేరు వాయల్పాడు, సదుం లలో సుమారు 50 కోట్ల రూపాయలతో ఆసుపత్రి నిర్మాణాలు చేయించానని ప్రస్తుతం అవి పనిచేస్తున్నాయని, పీలేరు నుండి మదనపల్లి వరకు నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని ప్రస్తుత పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఊపిరి ఆగిపతున్న కరోనా సమయంలో తాను తన ఎమ్మెల్యేలతో కలిసి సచివాల సిబ్బంది సహాయంతో జనానికి చేరువై సహకరించామని నేను నా సొంత నిధులతో వేల ఆక్సిజన్ సిలిండర్లను సరఫరా చేయించానని, మరణాల సంఖ్య తగ్గింపుతో దేశంలోని ఇతర రాష్ట్రాలకు జగనన్న ఆదర్శప్రాయుడయ్యాడు. రాజంపేట బిజెపి అభ్యర్థి కానీ టిడిపి అభ్యర్థి గాని ఏ ఒక్కరైనా వచ్చి కరోనా సమయంలో పలకరించలేదు. గత పది సంవత్సరాలుగా ఏ ఒక్క చిన్న లోపం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేశానని. ఏడు నియోజకవర్గాలలో మైనారిటీలలో 80% నాకు అనుకూలంగా ఉన్నారని. ఎక్కువ శాతం బీసీలు కూడా నా వైపే ఉన్నారని ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అవుతారని రాజంపేట సెగ్మెంట్లో నాతోపాటు శాసనసభ సభ్యులందరూ గెలుపు పొందుతారని మిథున్ రెడ్డి తెలిపారు.

## ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించండి



వేంపల్లె మేజర్ న్యూస్: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని యువరాజ్ రెడ్డి, ఎస్వీ సతీష్ రెడ్డి, రవికుమార్ రెడ్డిలు అభ్యర్థించారు. శుక్రవారం పట్టణంలోని కాలేజీ రోడ్డు, పాతహాలు వీధి, తొట్టివీధి, ఖతీఫ్ వీధి, పుల్లయ్యతోట, రాజాతోట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. సంక్షేమ పాలన అందించాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిందన్నారు. సంక్షేమ పాలనే వైఎస్సార్‌సీపీకీ శ్రీరామ రక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఏపి సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ షబ్బీర్ వలీ, యువజన విభాగం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్, నాయకులు తుషార్ నాగిరెడ్డి, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి ప్రజా ప్రచారం అదరహో

మొదటి పేజీ తరువాయి



జనసేన కూటమి నాయకులు కూడా చిత్తశుద్ధితో పనిచేస్తుండడం, పొత్తు ధర్మాన్ని పాటిస్తూ టిడిపి గెలుపుకు భారీగానే కష్టపడుతుండడంతో ఎక్కడ చూసినా టిడిపి ప్రచారాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు. ముఖ్యంగా మైనార్టీలను, ఇతర వర్గాలను ప్రసన్నం చేసుకోవడంలో టిడిపి నాయకులు భారీగానే సఫలీకృతమయ్యారు. ప్రతి మండలాన్ని ఒక యూనిట్ గా ఎంచుకొని ప్రత్యేక కార్యాచరణతో ప్రచారం నిర్వహిస్తుండడంతో రోజురోజుకీ వైసీపీ నుండి టిడిపిలోకి వలసలు జోరుగా కొనసాగుతున్నాయి. ఇలాగే పది రోజులపాటు తెలుగుదేశం నాయకులు కష్టపడి పని చేస్తే మాత్రం రాజంపేటలో టిడిపి జెండా ఎగడం ఖాయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### జిల్లా కేంద్రం అంశం కలిసి వస్తుంది

రాజంపేటలో జిల్లా కేంద్రం అంశం టిడిపికి బాగానే కలిసి వచ్చే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గత ప్రభుత్వంలో రాజంపేటకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ స్వయంగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటిస్తామని చెప్పడంతో అనేకమంది వ్యాపారస్తులు గాని, రియల్టర్లు, ఉద్యోగులు, సామాన్య ప్రజలకు కూడా ఇదే అంశంపై చర్చించుకుంటూ టిడిపికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అలాగే రాజంపేట పరిసర ప్రాంతాలలో నివసించే వారు కూడా రాజంపేటకు జరిగిన అన్యాయాన్ని ప్రస్తావిస్తూ ప్రచారానికి వచ్చిన టిడిపి నాయకులకు తెలియజేస్తున్నారంటే మరి ఈ ప్రధాన అంశాలు టిడిపికి భారీగా కలిసి వస్తాయనీ, అలాగే అన్నమయ్య డ్యాం బాధితులు కూడా పెద్ద ఎత్తున టిడిపికి మద్దతు ఇచ్చే అవకాశాలు ఉండడంతో నాయకులలో జోష్ తో పాటు గెలుపు ధీమా కనిపిస్తుంది. మరి రాబోయే పది రోజుల్లో ఈ ధీమా ను నిలబెట్టుకొని కచ్చితంగా టిడిపి జెండా ఎగరవేస్తామని పలువురు నాయకులు తెలియజేస్తున్నారు. మొత్తానికి కలసికట్టుగా టిడిపి నాయకులు పనిచేస్తూ, కూటమి పార్టీల సహకారంతో రాజంపేట కు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ గెలుపుకు బాటలు వేసుకుంటున్నారనే మాటలు జోరుగా వినిపిస్తున్నాయి.

# పుత్తా చైతన్య రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన యువత





చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని చెన్నూరులో తెలుగుదేశం పార్టీ కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి సమక్షంలో యువనాయకుడు గోర్ల పుల్లయ్య గారి శివారెడ్డి ఆధ్వర్యంలో యువకులు భారీ సంఖ్యలో టిడిపిలో చేరారు.శుక్రవారం ఉదయం గొర్ల పుల్లయ్య గారి శివారెడ్డి ఆధ్వర్యంలో యల్లమ్మ గుడి వద్ద నుండి యువకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీగా బయల్దేరి వెళ్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణ చైతన్య రెడ్డికి ఘన స్వాగతం పలికారు.యువకుల జై తెలుగుదేశం అంటూ నినాదలు చేస్తూ భారీ బైక్ ర్యాలీతో చెన్నూరు పసుపుమాయంగా మారింది.ఈ ర్యాలీ కొత్తరోడ్డు నుండి చెన్నూరు ప్రధాన వీధి గుండా పాత బస్టాండ్ మీదుగా యల్లమ్మ గుడి దగ్గరికి ర్యాలీగా చేరుకొన్నారు. ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకున్న పుత్తా చైతన్య రెడ్డి,లక్ష్మీరెడ్డికి పూల వర్షంతో స్వాగతం పలికారు.అనంతరం ఎల్లమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన సభలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుత్తా చైతన్య రెడ్డి మాట్లాడుతూ టీడీపీలోకి చేరిన ప్రతి ఒక్కరూ నా కుటుంబం సభ్యులన్నారు. చెన్నూ రులో మాకు మంచి బంధుత్వం ఉందన్నారు. మండలం లో యువత యువరక్తంతో ఉరకలేస్తూ తెలుగుదేశంకు జై కొట్టడం చూస్తుంటే మండలంలో తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం వస్తుందన్నారు.తమ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని తెలిపారు. పెరిగిపోయిన నిత్యవసర వస్తువుల ధరలు,కరెంటు చార్జీలు, పన్నులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు చూస్తున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వం వస్తే ధరలు నియంత్రణలో ఉంటాయనే భరోసా ప్రజలకు ఇస్తున్నామని చెప్పారు.చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రా లకు వెళ్లి ఉద్యోగాలు చేయకుండా సొంత రాష్ట్రం లోనే పని చేసుకునే పరిస్థితులు ఉంటాయన్నారు.యువత భవిష్యత్తుకు టీడీపీ గ్యారెంటీ ఇస్తుందన్నారు. వైయస్ జగన్మోహన్ మాట తప్పను మడమ తిప్పను అంటూనే మాట తప్పడం మడమ తిప్పడం అలవాటు చేసుకున్నా రన్నారు. ఇక ప్రస్తుతం ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీరాలంటే వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లో వచ్చానని చైతన్య రెడ్డి తెలిపారు.అనంతరం గొర్ల పుల్లయ్య గారి శివారెడ్డి, ప్రవీణ్, రియాజ్ వారి అనుచరు లతో పాటు ముస్లిం మహిళలతో కలిపి సుమారు 100 కు పైగా కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం గోర్ల పుల్లయ్య గారి శివారెడ్డి మాట్లాడుతూ గతంలో తమ బంధువులంతా తెలుగుదేశం పార్టీలో ఉన్నారని అయితే కొందరి మాటలు నమ్మి వైయస్సార్ పార్టీలో చేరితే గుండు కొట్టి పంపించారన్నారు. కమలాపురం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి చైతన్య రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై వారి సమక్షంలో నా అనుచరు లు, మిత్రులతో కలిసి తెలుగుదేశం పార్టీలోకి చేర మన్నారు. చెన్నూరులోని యువతను కలుపుకొని చైతన్య రెడ్డి గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే అయ్యే విధంగా పనిచేస్తా మన్నారు. చైతన్య రెడ్డికి చెన్నూరులో 5 వేల మెజారిటీ తెస్తామని తెలిపారు.చెన్నూరు గడ్డ తెలుగుదేశం అడ్డా అన్నారు. ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడి మన నియోజకవర్గాన్ని, మన మండలాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించాలి



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి బలపరిచిన తంబళ్లపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డికి సైకిల్ గుర్తు పైన, రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డికి కమలం గుర్తు పైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దాసరిపల్లి జయచంద్రారెడ్డి సతీమణి కల్పనా రెడ్డి అన్నారు. శుక్రవారం విజయ సంకల్ప ప్రచార యాత్ర కార్యక్రమంలో భాగంగా బి. కొత్తకోట మండలం మొటుకుపల్లి, చిన్నపల్లి, ఆరిమానిపెంట, పులుసు మానిపెంట, ముడివారి పల్లి గ్రామాల్లో టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కూటమి మేనిఫెస్టో వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా కల్పనా రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం, గ్రామాల అభివృద్ధి, సంక్షేమం కోసం టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని అన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి మొటుకు శివ, భాజపా రాష్ట్ర యువమోర్చా కార్యదర్శి బండి ఆనంద్, మాజీ ఎంపీటీసీ ఉమాదేవి, కూటమి నాయకులు గట్టు రెడ్డన్న, లక్ష్మీనారాయణ, బద్దిలరెడ్డి, నరసింహారెడ్డి, చలపతి, రఘుపతి నాయుడు, శంకర్, అమరనాథ్, ఆనంద్, రమణప్ప, అంజల అప్ప, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగాల మండలంలో టీడీపిలో చేరిన 30 కుటుంబాలు



లింగాల మేజర్ న్యూస్: పులివెందుల నియోజక వర్గంలో సీఎం జగన్‌కి వరుస షాక్‌లు ఇస్తున్న పులి వెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి. శుక్రవా రం లింగాల మండలం కోమన్నూతల గ్రామానికి చెందిన భయ్యం భార్గవ్, భయ్యంభాస్కర్, భయ్యం ప్రతాప్, భయ్యంఓబులేసు, భయ్యం ఎర్ర బయన్న, భయ్యంరాజు, ఉమ్మడి సూరి, విరపనేని మోహన్, నాగిరెడ్డి, భీష్మా రెడ్డితో సహా, 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై దేవిరెడ్డి సంజీవ రెడ్డి, లింగాల మండల టీడీపీ ఇంచార్జి విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు పులివెందుల నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుచరగణంతో వేలూరు మంతనాలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వేలూరు శ్రీనివాస్ రెడ్డి తన అనుచరుగణంతో శుక్రవారం ఉదయం సమావేశాన్ని నిర్వహించారు. పులివెందుల నియోజక వర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులతో మంతనాలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ స్థితిగతులపై చర్చించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన అనుచరగణం కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వంపై తిరుగుబాటు బావుట ఎగురవేస్తున్నారు. ముఖ్యంగా ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి సహకరించకుండా లేకుంటే అటు వైఎస్ఆర్సీపీ, టీడీపి కానీ, బీజేపిలోకి వెళ్లేందుకు అనుచరులు వేలూరుకు సూచించారు. కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఒక నిర్ణయానికి రానున్నట్లు వేలూరు శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షుడు అంబకపల్లె శ్రీకాంత్, పులివెందుల మండల అధ్యక్షుడు తిరుపాల్రెడ్డి, వేముల మండలాధ్యక్షుడు మహేంద్ర, తొండూరు మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వేంపల్లి మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, కిసాన్ జిల్లా కార్యదర్శి వెంగల్రెడ్డి, పులివెందుల తాలూకా మైనారిటీ అధ్యక్షులు భాష పాల్గొన్నారు.

## మాధవి రెడ్డి, భూపేష్ రెడ్డి గెలుపు కోసం కృషి

**టిడిపి కడప ఇంచార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు**



కడప అర్బన్ మేజర్ న్యూస్: టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి, ఎం పి అభ్యర్థి సి భూపేష్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ఆ పార్టీ కడప నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి ఎస్ అమీర్ బాబు అన్నారు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీ సోదరులకు ఎన్నెన్నో పదకాలు, రిజర్వేషన్లు, దుల్హని పథకం, రంజాన్ తోఫా లాంటి ఎన్నో పథకాలు మేనిఫెస్టోలో పెట్టారన్నారు అంతే కాకుండా ముస్లిం మైనార్టీ సోదరులందరి కోసం హజ హౌస్‌ను దాదాపు 28 కోట్ల రూపాయలు పెట్టి నిర్మించడం జరిగిందన్నారు ఈ ప్రభుత్వ వచ్చిన తర్వాత దాన్ని పూర్తిగా అసాంఘిక కార్యాలపాలకు నిలయంగా మార్చిందని విమర్శిం చారు దాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగిందని అమీర్ బాబు మండి పడ్డారు ఇందులో మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర అలీ, కడప నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయకుమార్ , నూర్ భాషా పాల్గొన్నారు

## అధికార, ప్రతిపక్ష నాయకులకు ఓటు అడిగే అర్హత లేదు



రాజంపేట మేజర్ న్యూస్ : అధికార, ప్రతిపక్ష నాయకులకు ఓట్లు అడిగే అర్హత లేదని, ఇండియా కూటమితోనే అభివృద్ధి సాధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. శుక్రవారం రాజంపేట కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి కొరకు రాజంపేటలో వైద్య కళాశాలతో పాటు డీమ్డ్ యూనివర్సిటీ ఏర్పాటు కొరకు ఉపాధి అవకాశాలు దొరక్క పొట్ట చేత పట్టుకొని కువైట్, కత్తర్, దుబాయ్ లాంటి విదేశాలకు వలస పోతున్న యువత కోసం ఈ ప్రాంతంలో దొరికే సహజ వనరుల ద్వారా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయించడానికి కృషి చేస్తామని, ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు వారికి పెళ్లిళ్లు చేయలేక వ్యభిచార కూపాలకు అమ్ముకుంటున్నారని, అటువంటి వారికి స్వయం ఉపాధి అవకా శాలు కల్పించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శివరామకృష్ణదేవరా, జ్యోతి చిన్నయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్య.కా.సం జిల్లా అధ్యక్షులు పండుగోల మణి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సలీం, వేణుగోపాల్ రెడ్డి , రాజశేఖర్, నాగమ్మ, నాయకులు శివయ్య నరసింహులు నిజాముద్దీన్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించండి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తనకు పదవి ఇచ్చినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులకు తూగుట్ల మధు సూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు లోకేష్, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, పులివెందుల నియోజక వర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్పుడు పులివెందుల ప్రాంతానికి సాగు నీరు త్రాగునీటితో పాటు వ్యవసాయ పరికరాలు సబ్సిడీ రూపంలో అందించారని ఉచిత కరెంటును కూడా అందిం చారని పేర్కొన్నారు. ఇంత చేసిన పులివెందుల ప్రాంత ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డికి 90000 మెజారిటీతో గెలిపించారని అయితే ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి పులివెందుల ప్రజలతో చెత్త పన్ను కూడా కట్టించుకుం టున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతులకు 2 లక్షల రుణమాఫీ

### ఏపిసిసి ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు, పిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని అలిరెడ్డిపల్లి, తువ్వపల్లి, కుమ్మరాంపల్లి, వీరన్నగట్టుపల్లి గ్రామాల్లో ఏపిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, పులివెందుల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ధృవకుమార్ రెడ్డి, వివేకానందరెడ్డి అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డిలు ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలోకి ఆయా గ్రామాల్లో వెళ్లినప్పుడు కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన లభిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెసు పార్టీతోనే రైతన్న రాజ్యం సాధ్యమని కాబట్టి ప్రజలకు, రైతులకు రైతున్న రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా రావడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల కుటుంబంలో ఉన్న ఒక మహిళకు రూ.8333 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏడాదికి లక్ష రూపాయలు చోప్పున 5 ఏళ్లకు రూ. 5 లక్షల వస్తాయాని తెలిపారు. గ్యాస్ సిలిండర్ రూ.500కే పంపిణీ, అలాగే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంద న్నారు. 10 ఏళ్ల నుండి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తు వారికి దొచి పెడుతున్నట్లు చెప్పారు. టిడిపి, వైసీపీ పార్టీలతో సామాన్యులకు ఒరిగేదేమి లేదన్నారు. కాంగ్రెసు పార్టీతోనే రాష్ట్రం కూడా అభివృద్ధి జరుగుతుందని, అధికారంలోకి వస్తే విభజన హామీలు అన్ని నెరవేర్చడం, ఇళ్లు లేని నిరుపేదలకు రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. కాంగ్రెసు ప్రవేశ పెట్టిన రుణమాఫీ పథకాన్ని ప్రజలు, రైతులు హర్షిస్తున్నారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో పార్లమెంటు స్థానానికి పోటి చేస్తున్న వైఎస్ షర్మిలా రెడ్డికి, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా పోటి చేస్తున్న ధృవకుమార్ రెడ్డికి గెలిపించేందుకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఉత్తన్న, అమర్, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, రామకృష్ణ వినయ్ కుమార్, మదార్, బద్రి, రవితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం తనయుడి ఆరాటం

### ఆర్.జె.వెంకటేష్‌తో కలిసి జునైద్ అక్బరీ ఎన్నికల ప్రచారం



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష గెలుపు కోసం ఆయన తనయుడు ఆరాటపడుతున్నాడు.ఇందులో భాగంగా నిమ్మనపల్లి మండలంలో ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిల గెలుపు కోసం టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జునైద్ అక్బరీ మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు.అనంతరం వచ్చిన ఎమ్మెల్యేల నిర్లక్ష్యంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందాలంటే మరోసారి జహాను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో ఎంతో అద్భుతంగా ఉందన్నారు.ఈ మేనిఫెస్టోతో అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు.ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని,ఇందుకు కారణం జగన్ చేతకానితనమేన్నారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని,ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రమణ,రాజన్న,రామకృష్ణ,రెడ్డెప్ప రెడ్డి, సుధాకర్, రెడ్డన్న, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజర్ నగదు,వస్తువుల విడుదల సులభతరం

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో స్వాధీనం చేసుకుని ఎఫ్.ఐ.ఆర్. ఫైల్ కాని నగదు, వస్తువులను సులభంగా విడుదల చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన జిల్లా సీజర్స్ పరిష్కార కమిటీ ద్వారా తక్షణ పరిష్కారాన్ని అందివ్వడం జరుగుతోందని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు సార్వత్రిక ఎన్నికలు 2024 కోడ్ అమలు నేపథ్యంలో.. జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ తనిఖీల ద్వారా జప్తు చేయబడి.. ఎఫ్.ఐ.ఆర్. ఫైల్ కానీ ప్రతి కేసును సీజర్స్ పరిష్కార కమిటీ సభ్యులు స్వయంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లోని విసి హాలులో ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు సీజర్స్ పరిష్కార కమిటీ సభ్యులు హాజరవుతారని, తగిన ఆధారాలతో వచ్చిన సీజర్స్ కు సంబంధించిన వారితో నేరుగా విచారించడం జరుగుతుందన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థితో గానీ, రాజకీయ పార్టీతో గానీ, ఎన్నికల ప్రచారంతో గానీ ఎలాంటి సంబంధం లేకుండా జప్తు చేయబడి.. ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయనటువంటి వాటిపై.. స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రకారం కమిటీ విచారిస్తుందన్నారు. సంబందిత ఆధారాలను పరిశీలన, విచారణ, నిజనిర్ధారణ అనంతరం సీజర్ చేయదగినవి కాదని నిర్ధారించాక.. సదరు కేసును స్వాధీనం చేసుకున్న నగదును సంబందిత వ్యక్తులకు విడుదల చేయడానికి కమిటీ తక్షణమే చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటి వరకు (శుక్రవారం) జిల్లా వ్యాప్తంగా పలు రకాల సీజర్స్ ఎన్ఫోర్స్మెంట్ టీముల ద్వారా.. రూ.1,164 లక్షల విలువ చేసే 1,363 కేసులు నమోదు కాగా అందులో 1,227 కేసులకు ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయడం జరిగిందన్నారు. ఎఫ్.ఐ.ఆర్. ఫైల్ కాని మిగిలిన 136 కేసులు (రూ.1,038 లక్షల విలువైన) సీజర్స్ పరిష్కార కమిటీ దృష్టికి రాగా.. అందులో సరైన ఆధారాలతో 123 కేసులను పరిష్కరించి అందుకు సంబంధించిన రూ.267 లక్షల విలువైన మొత్తాన్ని విడుదల చేసి సంబంధీకులకు అప్పగించడం జరిగిందన్నారు. మిగిలిన 13 కేసుల్లో.. 11 కేసులు తదుపరి విచారణ కోసం ఉంచగా... మరో 2 కేసులను సరైన ఆధారాలు లేకపోవడంతో పెండింగ్ లో ఉంచడమైనదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పుట్టా సుధాకర్ యాదవ్ కు ఘన స్వాగతం పలికిన రంగాపురం గ్రామ ప్రజలు



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండల పరిధిలోని రంగాపురం పంచాయతీలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన తెలుగు దేశం పార్టీ ప్రచార కార్యక్రమానికి హాజరైన పుట్టా సుధాకర్ యాదవ్ కు రంగాపురం గ్రామ ప్రజలు వేలాదిగా తరలివచ్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ భావితరాల భవిష్యత్తు కోసం మైదుకూరు అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజలను కోరారు. తెలు గుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో లో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు తెలుగు దేశం పార్టీ సైకిల్ గుర్తుపై వేయవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, తెలుగు దేశం పార్టీ మండల సమన్వయకర్త పుట్టా వెంకటస్వామి యాదవ్ ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గోవింద్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు సుబ్బయ్య, వీరయ్య, పుల్లయ్య నాయుడు, మామిళ్ళ కృష్ణారెడ్డి, రామసుబ్బయ్య, గోవిందు సుబ్బయ్య, అచ్చుకట్ల జిలాన్, జండాల మహబూబ్ భాష, పూల సుల్తాన్ ,జానకి రామ్, టి రమేష్ నాయుడు, పిచ్చినాయుడు, గంగి నాయుడు,దస్తగిరి బాబు, పల్లె గంగాధర్ ,కిషోర్ రెడ్డి, గంగిరెడ్డి రాజేష్ కుమార్ రెడ్డి (చిన్నా),తదితర తెదేపా నేతలు కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు.

# కడప అభివృద్ధిని చూసి ఓర్వలేకే చంద్రబాబు విమర్శలు

### మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి



కడప ఏడురోడ్లు, మేజర్ న్యూస్: కడప నగరంలో జరిగిన అభివృద్ధి ని చూసి చంద్రబాబు ఓర్వలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారని నగర మేయర్ కె సురేష్ బాబు అన్నారు గురువారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు. 2014లో అనేక భూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బాబు ఒక్క హామీ అయినా నెరవేర్చలేదని మండిపడ్డారు సంక్షేమం అంటే చంద్రబాబుకు ఏం తెలుసని ప్రశ్నించారు. అసెంబ్లీలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్ ను అవమానపర్చేలా బయటకు పంపారని ప్రజా క్షేత్రంలో జగన్ పాదయాత్ర చేసి నవరత్నాల పథకాల ద్వారా అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగనని చెప్పారు కరోనా లాంటి కష్టకాలంలో ప్రతి ఒక్కరికీ అండగా మద్దతుగా ముఖ్యమంత్రి నిలిచారని అన్నారు గత చంద్రబాబు హయాంలో మేయర్‌గా తాను ఉన్నా ఒక్కరికీ కూడా న్యాయం చేయలేక పోయానని ఆవేదన వ్యక్తంచేశారు అనంతరం ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ అవినీతి రహిత పాలన దిశగా జగన్ పాలన సాగుతోందని చెప్పారు. సిఎం వైయస్ జగన్ వైద్యం, విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు 2.60 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని చెప్పారు10 కి 10 ఎమ్మెల్యే సీట్లు వైసీపీ గెలుస్తుందని జోస్యం చెప్పారు ఒక్క నియోజకవర్గంలో కూడా టీడీపీకి డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైంది కాదని ధ్వజమెత్తారు వివేకా హత్య కేసు విచారణ హైకోర్టు లో ఉండగా దానిపై ఎవరూ మాట్లాడ కూడదని న్యాయ స్థానాలు చెప్పినా చంద్రబాబు, ఆపార్టీ నాయకులు లెక్క చేయడం లేదని చెప్పారు. రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఎస్ కరీముల్లా మాట్లాడుతూ నిష్పక్షపాతంగా వివేకా హత్య కేసు విచారణ సాగాలని అది తెలుగుదేశం పార్టీ నాయకుల నుంచి మొదలు పెడితే అసలు విషయం బయటకి వస్తుందని పేర్కొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మల్‌రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్ : రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కడప జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎంపిక చేశారు మల్‌రెడ్డి వెంకటేశ్వర రెడ్డి విన్న ప్రతిభావంతులు వికలాంగులకు రాజ్యాంగం కల్పించినటువంటి హక్కుల కోసం సంక్షేమ పథకాల కోసం సమన్యాయం చేస్తానని విలేకరులతో వారు అన్నారు. మల్‌రెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు వయోవృద్ధులకు సమన్యాయం చేస్తామని హక్కుల నుండి కోసం ప్రభుత్వం పై పోరాటం చేస్తామని వారు అన్నారు.

# టిడిపి స్టార్ క్యాంపైనర్ మల్లెల రెడ్డి భాష



పీలేరు మేజర్‌న్యూస్ : టిడిపి రాష్ట్ర ముస్లిం మైనారిటీ ఎన్నికల ముఖ్య ప్రచారకర్తగా పీలేరుకు చెందిన డాక్టర్ మల్లెలరెడ్డి భాష. మరియు ఇమ్దాదుల్ ఎన్నికయ్యారు. టిడిపి రాష్ట్ర కమిటీ విడుదల చేసిన రాష్ట్రవ్యాప్త స్టార్ క్యాంపెనర్లలో పీలేరు నియోజకవర్గం నుండి వీరిద్దరికి చోటు దక్కింది. పీలేరు పట్టణానికి చెందిన డాక్టర్ మల్లెల రెడ్డి భాష గతంలో పీలేరు సర్పంచ్ గా జడ్పిటిసి గా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ పనిచేశారు. విద్యా అర్హత కలిగిన రెడ్డి భాష పీలేరు నియోజకవర్గంలో టిడిపిలో మంచి పేరు సంపాదించుకున్నారు అలాగే గతంలో రాష్ట్ర నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ గా పనిచేసిన ఇందాదుల్ ప్రస్తుతం రాష్ట్ర నూరు భాష సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షునిగా ఉన్నారు. టిడిపి మేనిఫెస్టోను ముస్లిం మైనార్టీలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర కమిటీ వీరిద్దరిని ఎంపిక చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టిన బాధ్యత నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముస్లిం మైనార్టీల ఓట్లు వచ్చే విధంగా కృషి చేస్తామని రెడ్డి భాషా తెలిపారు.

# న్యాయవాదుల సంక్షేమం కోసమే తెలుగుదేశం

## నందమూరి యువసేవాసమితి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: న్యాయవాదుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయడమే కాకుండా న్యాయస్థానాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉచిత న్యాయసేవల అందుబాటుకు లీగల్ కియోస్క్‌ల స్థాపన, జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వ స్టయిఫండ్ నెలకు రూ. 10000 ఇస్తూ జూనియర్ న్యాయవాదుల శిక్షణకు ప్రత్యేక ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టో ప్రకటించిన నారా చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డిని, కడప పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి సి.భూపేష్ రెడ్డిలకు సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి, మెజారిటీతో గెలిపించాలని నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో స్థానికంగా వున్న న్యాయవాదులను కలసి ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ యస్టీసెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు డా. మచ్చా నాగభూషణం(అఖండ), తాటి సుధాకరయాదవ్, ఎస్. సురేష్ కుమార్, సిజె.సమర తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గం సీఎం జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలి

మొదటిపేజీ తరువాయి

రేణుకమ్మ,కో ఆప్షన్ మెంబర్ శారద రెడ్డి,20వ వార్డు వినుతా భాయి, మహేష్ కుమార్ రెడ్డి,దేవిరెడ్డి అమరనాథ్ రెడ్డి,దేవిరెడ్డి పద్మజా రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్బంగా పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం సమస్యలను పరిగణనలోకి తీసుకొని వాటి పరిష్కారానికి ప్రాధాన్యతస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలందరూ వైఎస్ఆర్సిపికి అండగా నిలిచారని, అందులో భాగంగానే ఏడు అసెంబ్లీ సీట్లు వారికి కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు.మదనపల్లి, తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు నియోజక వర్గాలలో తాగునీటి కష్టాలు పూర్తిగా పరిష్కరించడం కోసం 2600 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకాన్ని తీసుకువస్తూ ఇంటింటికి మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతోనే అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఎంపీ మిథున్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతోనే ఫోర్ లైన్ రహదారులు పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. మదనపల్లికి మెడికల్ కాలేజ్ తీసుకురావటం,బీటి కళాశాల యూనివర్సిటీ చేసుకోవడం,కేంద్రీయ విద్యాలయం, గ్రామీణ రోడ్లకు మహర్దశ, బ్రిడ్జిల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. నల్లారి కుటుంబానికి స్వర్గీయ వైయస్సార్ రాజకీయంగా అవకాశాలు కల్పిస్తే, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నామరూపాలు లేకుండా చేసి జగన్మోహన్ రెడ్డిని జైల్లో పెట్టించిన ఘనుడని విమర్శించారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో కిరణ్ కుమార్ రెడ్డికి మిథున్ రెడ్డికి ఎక్కడ పోలికలు లేవన్నారు.13వ తేదీ జరగబోవు ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థులుగా నిస్సార్ అహమ్మద్,ద్వారకనాథ్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే ద్వారకనాద్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలకు పింఛన్లు పంపిణీలో జరుగుతున్న ఇబ్బందులే అద్దం పడతాయన్నారు.చంద్రబాబు నాయుడు ద్వంద వైఖరికి రాయచోటి, మదనపల్లిలో జిల్లాల విషయంలో చేస్తున్న వ్యాఖ్యలే నిదర్శనమని విమర్శించారు. శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ వైయస్సార్సీపీతోనే రాష్ట్రంలో రెడ్లకు గుర్తింపు వచ్చిందని,జగన్మోహన్ రెడ్డి పార్టీతో ప్రజల ఆదరాభిమానాలు చురగొన్నారని,పేదల అభ్యున్నతికి పెద్దపీట వేశారని కొనియాడారు.డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు రెడ్డి సోదరులంతా అండగా నిలసి ఓట్లు వేసి గెలిపించాలని చేశారు.ఒకవైపు సంక్షేమానికి,మరో వైపు అభివృద్ధికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రిని రెండవ సారి గెలిపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు.నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సామాన్య,బడుగు,బలహీన వర్గాలకు న్యాయం జరగదని,అందుకు తానే నిదర్శనమని పేర్కొన్నారు.డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే ప్రజలందరికీ మంచి చేస్తారన్నారు.ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి మిథున్ రెడ్డి,నిస్సార్ అహమ్మదులను గెలిపించాలన్నారు.తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ జగన్ నాయకత్వంలోనే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని కుల,మత,రాజకీయాల అతీతంగా అభివృద్ధి పలాలు,సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన జగన్

## కాంగ్రెస్ కూటమి అభ్యర్థి గాలి చంద్ర



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : ఆంధ్ర రాష్ట్రాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి అప్పుల కుప్పగా మార్చాడని కమలాపురం కాంగ్రెస్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర అన్నారు.శుక్రవారం పెండ్లిమర్రి మండలం లోని వెల్లటూరు పెండ్లిమర్రి నంది మండలం తదితర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో అరాచక శక్తులు రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయని ధ్వజమెత్తారు. విద్యుత్ చార్జీలు, నిత్యావసరాల ధరలు, పన్నులు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరగొట్టారని విమర్శించారు. బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహాలక్ష్మి పథకాలను అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ప్రజలందరికి నవరత్నాల లబ్ధి అందాలంటే వైసీపీని గెలిపించాలి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: అభివృద్ధి కొనసాగి, ప్రజలందరికి నవరత్నాల లబ్ధి అందాలంటే వైసీపీ ని గెలిపించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఈనెల 13వ తారీకున జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 37వ వార్డులో కడప జిల్లా వైసీపీ పార్లమెంటు అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డిని, ప్రొద్దుటూరు వైసీపీ శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 37 వార్డు ఇంచార్జ్ భీమునిపల్లి నాగరాజు, బూత్ కన్వీనర్లు, బూత్ ఇన్చార్జులు, వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం జగనన్న గెలుపు కోసం మేమంతా సిద్ధం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఇంటింటికీ జగనన్న కోసం మేమంతా సిద్ధమని మదనపల్లి మునిసిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం, జగన్ సేవాదళ్ అధ్యక్షులు ముజీబ్, కౌన్సిలర్ బీఏ ఖాజాలు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక 18 వ వార్డు సైదాపేటలో ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు విస్తృత ప్రచారం నిర్వహించారు. గడిచిన ఐదేళ్లలో సీఎం జగనన్న చేసిన మేలును మరోసారి ప్రజలకు వివరిస్తూ,వైయస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మదులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా అభ్యర్థించారు.బూత్ స్థాయి కమిటీలతో కలసి ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందిస్తు వైఎస్ఆర్సిపి వచ్చే ఐదేళ్లలో చేసే మంచిని వివరిస్తూ మేనిఫెస్టో అందించి ప్రచారం చేశారు.మునిసిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం,జగన్ సేవాదళ్ అధ్యక్షులు ముజీబ్ లు మాట్లాడుతూ పేదలే వైఎస్సార్సీపీ స్టార్ క్యాంపెయినర్లని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి మంచి చేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కావున ప్రజలంతా వారికి జరిగిన మేలును గుర్తించి మరో అవకాశం ఇవ్వాలని కోరారు.మంచి చేసిన పార్టీకి అండగా ఉంటే మరింత మంచి జరుగుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద హయాంలో అభివృద్ధి జరుగుతుందనే పార్టీలో చేరాం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి హయాంలో ప్రొద్దుటూరు అభివృద్ధి జరుగుతుందనే తెలుగుదేశం పార్టీలో చేరామని 32వార్డులో నాయకుడు నెయ్యి శేఖర్, బత్తల రాజశేఖర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వారు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన బత్తల రాజశేఖర్ యాదవ్, శివశంకర్, మురళి, గోవర్ధన్, జగన్. శివ, విష్ణు, అనిల్ నాగరాజు, శ్రీను, బాబయ్య తదితరులు చేరారు. వారందరికి టిడిపి కండువాలు వేసి వరదరాజులరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేస్తామని వివరించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీలో చేరికలు తమ విజయం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు సియం సురేష్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, నాయకులు బద్వేలి శ్రీనివాసులరెడ్డి, బద్వేలి రవీంద్రారెడ్డి, బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్లు సీతారామిరెడ్డి, అమిర్, ఖలీల్, జనసేన జిలాన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల్లో తీవ్రమైన వ్యతిరేకత

మొదటిపేజీ తరువాయి

కార్యకర్తలే మేనిఫెస్టో ఎత్తిపోయిందని చెబుతున్నారని, కచ్చితంగా టీడీపి ప్రభుత్వం వస్తుందని వైసీపీ పార్టీ వారే చెబుతున్నారని, వైయస్ జగన్ చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలు అని అంటున్నారని. వైసీపీ వారికి సంపద సృష్టించడం చేత కాదని చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి సంక్షేమ పథకాలు ఇచ్చి అభివృద్ధి చేస్తాడని, టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్కార్పియో వాహనం బోల్తా 10 మందికి గాయాలు





ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట మండలం కడప చెన్నై ప్రధాన రహదారిలోని చెర్లోపల్లి గ్రామం పరిసరాల్లోని చెరుకు తోటల జాతీయ రహదారి వద్ద శుక్రవారం సాయంత్రం స్కార్పియో వాహనం బోల్తా కొట్టడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన 10 మంది స్కార్పియో వాహనంలో తిరుమల శ్రీ వారి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో ఆళ్లగడ్డకు వెళ్లే క్రమంలో ఒంటిమిట్ట మండలం చెర్లోపల్లె గ్రామం చెరుకు తోటల రహదారి వద్దకు వచ్చేసరికి దురదృష్టవశాత్తు వాహనం చెట్టు కు కొట్టి బోల్తాపడడం జరిగింది. వాహనంలో ప్రయాణిస్తున్న పదిమందికి గాయాలయ్యాయి. వైశాలి, వైష్ణవి, శ్రీను, సౌరవ్, చైతన్య, రమణ కుమారి, దివ్య, హాసిని, భవేష్ తదితరులు గాయాల పాలయ్యారు. హాసిని(05) చైతన్య,(13) దివ్య(20)లకు ఎక్కువ గాయాలై తీవ్ర రక్తస్రావమై విషమ పరిస్థి తిలో ఉన్నారు. గ్రామస్తుల నుంచి సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు, మల్లికార్జున తదితరులు సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదానికి గురైన విషయాలను స్థానికులను అడిగి తెలుసు కోవడం జరిగింది. గాయాలతో బాధపడుతున్న క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉమ్మడి జనసేన కూటమి అభ్యర్థి గెలుపు ఖాయం

**జోరుగా కూటమి ప్రచారం**

**పుల్లంపేట మండలంలో జోరందుకున్న ప్రచారం**



పుల్లంపేట, మేజర్‌న్యూస్: పుల్లంపేట మండలం బావికాడపల్లి గ్రామ పంచాయితీలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, కస్తూరి విశ్వనాథ నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్ ని గెలిపించడం కోసం, ముక్కా సాయి వికాస్ రెడ్డి సతీమణి,ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కోడూరులో ఉమ్మడి జనసేన అభ్యర్థి అత్యధిక మెజార్టీ గెలవబోతున్నారని, ప్రజలకు మంచి సేవలు అందిస్తామని, గ్లాస్ గుర్తుకు ఓటేసి గెలిపించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, పుల్లంపేట మండల తెదేపా అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, యూనిట్ ఇంచార్జ్ చుండు ఈశ్వర్ నాయుడు, కువైట్ తెలుగుదేశం ప్రధాన కార్య దర్శి మారోతు మల్లి, పద్మాకర్ రెడ్డి,లాయర్ హనుమంత నాయుడు, కర్ణం రాజా నాయుడు, కృష్ణమ నాయుడు,కేసినేని నారాయణ నాయుడు, విజయ్ కుమార్ చౌదరి, బిజెపి నాయకులు, పోతుగుంట రమేష్ గండికోట రామకృష్ణ,బీసీ నాయకులు శివయ్య, ఎస్సీ నాయకులు కొండంపల్లి మల్లి, మణికంఠ, జనసేన నాయకులు, వెంకట రమణ, మణి, కొండేటి చెంగయ్య,వెంకటరాయుడు, కుప్పాల రామకృష్ణ,మల్లి, శ్రీహరి,పటం వెంకటేష్ తెలుగుదేశం జనసేన బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టిడిపి నుండి వైసిపిలోకి 40 కుటుంబాలు వైసిపి లోకి చేరిక

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎస్వీ సతీష్ రెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్సార్‌సీపీ లోకి 40 కుటుంబాలు చేరాయి. శుక్రవారం స్థానిక బిడాలమిట్ట ప్రాంతానికి చెందిన హబీబ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబాల వారికి శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు ఫయాజ్, రియాజ్, బాబాజీ, సమీర్, జహీర్, అల్తాఫ్, బర్కత్, అబ్దుల్ రెహమాన్, ఇస్మాయిల్ తో పలు కుటుంబాలు ఉన్నాయి. ఈ సందర్భంగా చేరిన కుటుంబాలు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలనను ఆకర్షితులై పార్టీలోకి చేరడమైందన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితే పులివెందుల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఏపి సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ షబ్బీర్ వలీ, ఎంపిటిసి హబిబుల్లా, నాయకులు రుద్ర భాస్కర్ రెడ్డి, ఆది కసిరెడ్డి, మునీర్, బిఎస్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజంపేటకు నారా లోకేష్ రాక



రాజంపేట, మేజర్ న్యూస్: నేడు రాజంపేటకు టిడిపి యువ నాయకులు నారా లోకేష్ రానున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఓటర్లతో, యువకులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొని వారితో మమేకమయ్యేందుకు వస్తున్నట్లు టిడిపి శ్రేణులు తెలియజేశారు. ఎన్నికల నేపథ్యంలో యువతకు తెలుగుదేశం అందించబోయే భరోసా గురించి ఆయన ఈ సమావేశంలో వివరించనన్నట్లు సమాచారం. అలాగే తెలుగుదేశం అధికారంలోకి రాగానే మొదటి సంతకం డీఎస్సీ పైనే పెడుతున్నట్లు ఇప్పటికే ప్రకటించడంతో లోకేష్ యువతతో ముఖాముఖి కార్యక్రమానికి యువత పెద్ద ఎత్తున హాజరై నారా లోకేష్‌తో సమావేశంలో పాల్గొనాలని కోరారు.

## జగన్ అరాచక పాలనను తరిమి వేయ్యండి

**టిడిపి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జగన్ ప్రభు త్వ అరాచక పాలనను ప్రజలందరూ కలిసి తరిమి వేయ్యండి ప్రొద్దుటూరు కూటమి తెలు గు దేశం పార్టీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. శుక్రవారం మునిసిపాలిటీ పరిధిలోని 17వవార్డు నడింపల్లె రోడ్డు ప్రాం తాల నందు తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఇప్పటికే ప్రజల్లో మార్పు వచ్చిందని తెలుగుదేశం పార్టీకి ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమన్నారు. స్థానిక నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాములేటి నరసింహులు, బాబయ్య మీరావల్లి రమేష్ రెడ్డి, కిషోర్, జయసింహ, ఖాసీం, ఆటోబాబయ్య ప్రొద్దుటూరు సుభాన్ బాషా, భార్గవ్ మిరాహుస్సేన్ బాబయ్య, భద్రయ్య, మగబుల్ యుగంధర్ తప్పేశివ ఆయన వెంట ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, మున్సిపల్ కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, మునీర్, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి, నాయకులు జనసేన నాయకులు జిలాన్, బిజెపి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు జీవితాల్లో వెలుగులు తెస్తాం

**ప్రచారంలో టీడీపీ నేత సుగవాసి ప్రసాద్ బాబు**



వీరబల్లి, మేజర్‌న్యూస్: వీరబల్లి మండలంలోని మట్టి పంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు ఇంటింటికి తిరిగి ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపిం చాలని శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్డీఏ ఉమ్మడి మేనిఫెస్టోలో బడుగు బలహీన వర్గాలు కార్మిక, కర్షకులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టేందుకు మేనిఫెస్టో రూపొందించారని తెలియజేశారు.పోలవరం ప్రాజెక్టులు ముందుకు సాగడం లేదని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పోలవరం పనులు పూర్తి చేస్తార న్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెంది నిరుద్యోగ సమస్య, వంట ధరలు, కూరగాయల ధరలు, నిత్యవసర సరుకులు, విద్యుత్ బిల్లులు, ధరలన్నీ అదుపులోకి వస్తాయని సామాన్యులకు మేలు చేసే విధంగా తెలుగుదేశం పార్టీ ఆలోచన చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి చంద్రన్న ముఖ్యమంత్రి చేసుకుంటే మళ్ళీ రాష్ట్రం అభి వృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. మట్టి గ్రామంలోని పెద్దూర్ కస్పా, వడ్డేపల్లి తొగటపల్లె పత్తి రాజు గారి పల్లె ఎల్లంపల్లి బోర్ రెడ్డి పల్లె బత్తినోళ్లపల్లె ఇంటింటికి తెలుగుదేశం పార్టీని అభ్యర్థిని సుగవాసి సుబ్రహ్మణ్యం, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొరముట్ల అభివృద్ధి తెలియని శాసనసభ్యుడు



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అభివృద్ధి ఎరుగని ఎమ్మెల్యే అని ఎన్‌డిఏ నాయకులు తాతంశెట్టి నాగేంద్ర అన్నారు. శుక్రవారం జనసేన కార్యాలయంలో ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో స్వగ్రామానికి లైటు, రోడ్లు వేయలేని వైకాపా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పూర్తిస్థాయిలో ఓటు అడిగే హక్కు కోల్పోయాడని ఆయన అన్నారు. అదేవిధంగా తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి తప్పక గెలిచి పూర్తిస్థాయిలో అభివృద్ధిలో రైల్వేకోడూరును చేస్తామని వారు అన్నారు. బిజెపి నాయకులు గడ్డం చెంగల్ రాజు మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఎమ్మెల్యేకి తెలియదని ఆయన కేవలం స్వలాభం కోసమే పనిచేశారని రైల్వే కోడూరు నియోజకవర్గం గురించి ఏనాడు అసెంబ్లీలో చర్చించిన దాఖలాలు లేవని పూర్తిస్థాయిలో అభివృద్ధి లో రైల్వే కోడూరు వెనకబడిందని అందుకు నిదర్శనం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పనితీరు అని అన్నారు. టిడిపి నాయకులు హేమరాజ్ మాట్లాడుతూ ఏనాడు సిమెంట్ రోడ్లు వేసిన పాపాన వైసిపి నాయకులు పోలేదని ఛాలెంజ్ చేసి చెబుతున్నానని తమ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ చంగల్ రాయుడు వేసిన రోడ్డు లేనని ఆయన చాలెంజ్ విశారు. పూర్తిగా అభివృద్ధిలో రైల్వేకోడూరు ఎంతో వెనకబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు నవీన్. పులపుత్తూరి రామసుబ్బారెడ్డి, నవీన్, జయప్రకాష్ నారాయణ వర్మ, వరికుట్టి నాగ రాజా, మనీ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ సునీత సుడిగాలి పర్యటన



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్న దివంగత నేత వైఎస్ వివేకానంద రెడ్డి కూతురు సునీత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయజ్యోతి శుక్రవారం బూరగమనపల్లె, రామేశ్వరం, నగలకుంట్ల, వెంకటాపురం, జిల్లెళ్ల, వాసుదేవపురం, చింతలపల్లె, ఇదులపల్లె, కొండుగారిపల్లె, చిన్నాయపల్లె, అగ్రహారం, ఎల్లోవపల్లె, గానుగపెంట గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతికి, కడప పార్లమెంట్ అభ్యర్థిగా షర్మిల రెడ్డికి హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని వైయస్ సునీత రెడ్డి అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అన్వర్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు సుమంత్ కుమార్,బద్వేలు యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు బాషా, సీపీఐ మండల కార్యదర్శి మస్తాన్ ,సీపీఎం మండల కార్యదర్శి భైరవ ,కేశవ,సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దినేనికాల్వ, రాచపల్లిలో తీవ్రనీటి సమస్య

**పట్టించుకోని అధికారులు, నాయకులు**



సుండుపల్లి మేజర్‌న్యూస్ : సుండుపల్లె మండలం పెదినేని కాల్వ రాచపల్లిలో తాగునీటి సమస్యా చాలా ఎక్కువగా ఉంది, పల్లెలో పెద్దవారు ఎక్కువగా వున్నారు. నీరు లేక చాలా కష్టాలు పడుతున్నారు, సాగు నీరు ఎలాగో కారువుగా ఉంది బోర్లలో నీళ్లు అడుగంట పోవడం వల్ల రైతుల పరిస్థితి దీనంగా ఉంది వర్షం కోసం ఎదురు చూస్తూ , తాగునీరు కరవై ప్రజలు అల్లాడి పోతున్నారు. అధికా రులు, నాయకులు , మేల్కొని వారి సమస్యలు తీర్చవలసినదిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## జాతీయ కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమం

### సబ్‌యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్ : బి. కోడూరుమండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధి లోని విలేజ్ హెల్త్ క్లినిక్ మరియూ సచివాలయం పెద్దుల్లపల్లి గ్రామములో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బంది కి ఆశా కార్యకర్తలకు మరియూ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని టి. నరసింహా రెడ్డి మలేరియా సబ్ యూనిట్ అధికారి పోరుమామిళ్ల, నిర్వహించడం జరిగినది. అంటువ్యాధులు,వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్ర త, దోమలార్వా నియంత్రణ, డెంగు మలేరియా, చి కున్ గున్య, ఫైలేరియా జబ్బులగురించి ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిస రాలు పరిశుభ్రముగా పెట్టుకోవాలన్నారు. వైద్య సిబ్బంది, యమ్ యల్ హెచ్ పీ లు, ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం, ఫ్రైడే డ్రై డే, కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి దోమ లార్వా పరీక్ష లు చేసి లార్వా వున్న తొట్లు, స్లంపులు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు శుభ్రం చేసుకోని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోమని ప్రజలకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, నూర్జ హాన్, ఎంఎల్‌హెచ్‌పి, అశ్వని, ఆశా కార్యకర్త, మంజుల, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మహేశ్వర్ నర్మద పుష్కరాలలో భక్తులకు అన్నదానం

### ఏపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మధ్యప్రదేశ్ రాష్ట్రం మహేశ్వర్ నందు అత్యంత బ్రహ్మాండంగా జరుగుతున్న నర్మద పుష్కరాల సందర్భంగా భక్తులకు ఉచితంగా అన్నదానం చేస్తున్నట్లు ఏపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ మరియు శ్రీవెంకటేశ్వర బ్రాహ్మణ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ నారాయణ మూర్తి,ఏపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణలు తెలిపారు.ఈ నెల 1వ తేదిన ప్రారంభమైన పుష్కరాలు 12వ తేదీ వరకు కొనసాగుతాయని ఇందులో భాగంగా పాల్గొనే సీనియర్ సిటిజన్లకు భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతి రోజు వేలాదిగా పుష్కరాలకు హాజరవుతున్న సీనియర్ సిటిజన్లకు,భక్తులకు ట్రస్ట్ తరపున అన్నదానం చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా చైర్మన్ నారాయణ మూర్తి మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానము గొప్పదన్నారు.ఆకలితో ఉన్న సీనియర్ సిటిజన్లకు మరియు భక్తుల ఆకలి తీర్చడం కోసమే ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చి అన్నదాన కార్యక్రమం చేస్తున్నామన్నారు. ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ నర్మదా పుష్కరాలను పురస్కరించుకొని నారాయణ మూర్తి చేస్తున్న సేవలను కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్లకు సేవలు అందించడమే కాకుండా పుష్కరాలలో భక్తుల ఆకలి తీర్చడం,సీనియర్ సిటిజన్స్‌కు అండగ ఉండడం కోసం ప్రతిరోజు వేలాది మంది భక్తుల ఆకలిని తీర్చుతుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మంచి పౌష్టిక విలువలతో కూడిన ఆహార పదార్థాలను ఆంధ్రప్రదేశ్ నుండి తీసుకు వచ్చిన వంట వారితో భోజనాలు తయారు చేయించి నారాయణమూర్తి అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని,అందులో తాము పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి 150 ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలలో సీటా - 2కె24 జాతీయ స్థాయి సింపోజియం



కురబలకోట,మేజర్‌న్యూస్: అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం "సీటా – 2కె24" ను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.ఆర్.రాజగోపాల్, జల వనరులు శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ (డబ్ల్యూఆర్డి), మదనపల్లె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సివిల్ ఇంజనీరుకు సివిల్ ప్రాజెక్టులో సర్వే,నాణ్యత అంచనా,ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ వంటివి చాల ఉపయోగపడుతాయని,ఈ దశలలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలన్నారు. సుమారు యాభై సంవత్సరాల క్రితం, నీరు అనంతమైన వనరు అనే అభిప్రాయం ఉండేది.అప్పటి జనాభా, ప్రస్తుత జనాభాలో సగం కంటే తక్కువ ఉండేది.ప్రస్తుతం నదుల నుండి తీసుకుంటున్న నీటి పరిమాణంలో మూడవ వంతు మాత్రమే అప్పట్లో అవసరమయ్యేది.నేడు, నీటి వనరుల కోసం పోటీ పెరిగింది.కాబట్టి నీటిని సక్రమమైన పద్ధతుల ద్వారా నీటి నిల్వలు చేయడానికి ప్రాజెక్టులని నిర్మించుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.కమాల్ బాషా మాట్లాడుతూ ఈ జాతీయస్థాయి సాంకేతిక సింపోజియంకు దేశ నలుమూలల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్,ప్రాజెక్ట్ ఎక్స్‌పో,ఆటో క్యాడ్ డ్రాయింగ్, వెబ్ డిజైనింగ్ ఈవెంట్‌లలో పాల్గొనడానికి వచ్చారన్నారు. విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి నిర్వహించడానికి ప్రోత్సహించిన కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ లిప్ప మిశ్రా,డాక్టర్ వై.సుధీర్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పతి గెలుపు కోసం సతి ఎన్నికల ప్రచారం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపు కోసం ఆయన సతీమణి గుల్నాజ్ బేగం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం రాత్రి 24వ వార్డు పరిధిలోని గాంధీపురం నందు మాజీ కౌన్సిలర్ తలారి రాధమ్మ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గుల్నాజ్ బేగం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు నవ్యాంధ్రప్రదేశ్ ను ఆయన ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు.ఆయన ఎంతో ముందు చూపు కలిగిన నాయకుడు అన్నారు.ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలో మహిళలకు ఎంతో పెద్దపీట వేశారన్నారు.అదేవిధంగా గతంలో షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.వైకాపా పాలనలో మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి పోయిందన్నారు.అనంతరం మాజీ కౌన్సిలర్ రాధమ్మ మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని,మహిళలకు పెద్దపీట వేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని కొనియాడారు.ఓ పక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,మరోవైపు అధిక చార్జీల మోతతో సామాన్య ప్రజలను వైకాపా ప్రభుత్వం దోచుకుంటుందన్నారు.వీటిని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తు,ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి,నందిని రాయల్, విజయమ్మ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌టియు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారంలోనే కాక, సామాజిక సేవలో సైతం విశేష కృషి చేస్తున్న సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం అని ఆ సంఘ రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పోరుమామిళ్లలోని బస్టాండు ఆవరణలో గల జి.రమణ చలివేంద్రం దగ్గర ఎస్టీయు పోరుమామిళ్ల రీజియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టడమైనది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాటాడుతూ, కరోనా విపత్కర పరిస్థితులలో పేదవారికి సహాయం చేయడం లోనూ, ప్రమాదాలలో గాయపడిన వారికి లేదా గర్భిణీ స్త్రీలకు రక్తదానం చేయడం లోనూ, వివిధ కారణాలతో మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు పెన్షన్ ప్రయోజనాలు, కారుణ్యనియామకం ద్వారా ఉద్యోగాలు వచ్చేటట్లు కృషి చేయడం, మొక్కలు నాటడం, ప్రభుత్వ పాఠశాలల యందు చదువుతున్న విద్యార్థులకు మెటీరియల్, కెరీర్ గైడెన్స్ అందించడం లాంటి సామాజిక సేవాకార్యక్రమాలు ఎస్టీయు పక్షన చేపడుతుంటామన్నారు. అదే విధంగా ఎస్టీయు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లక్ష రూపాయలకు పైగా వెచ్చించి, కూలింగ్ యంత్రంతో కూడిన చలివేంద్రంను నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రకౌన్సిలర్లు యు.సుబ్రమణ్యం, ఓ.చంద్రహాసరెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నాణ్యమైన విద్య లభిస్తుందని,తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వాకా చంద్రశేఖర్, రీజనల్ కన్వీనర్, క్రిష్ణారెడ్డి, కోకన్వీనర్ రమణ, జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి, కుళ్లాయప్ప, మండల ప్రధానబాధ్యులు వెంకటరెడ్డి, బాలఓబయ్య, జయరామిరెడ్డి, శ్రీనివాసులు, జిల్లాకౌన్సిలర్లు రాజగోపాల్, కస్తూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధురాలికి అంత్యక్రియలు



కాశినాయన, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఓబులాపురం గ్రామ సమీపంలో ఉన్న వివేకానంద సేవాశ్రమంలో సేద తీరుతున్న వేల్పుల గంగమ్మ (62) అనే అనాథ వృద్ధురాలికి శుక్రవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. వివరాలిలా ఉన్నాయి.. చింతకొమ్మ దిన్నె దగ్గర రోడ్డుపైనే ఎవరు లేక, నడవలేక మలమూత్రాలు శరీరంపైన విసర్జిస్తున్న గంగమ్మ దీని స్థితిని చూసిన స్థానికులు వివేకానంద సేవాశ్రమంలో చేర్పించారు. రెండు నెలలగా మంచానికే పరిమితమైన గంగమ్మ శుక్రవారం ఉదయం మృతి చెందడంతో సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు కర్నాటి మద్ది రెడ్డి, సుంకె వెంకటేశ్వర్లు, మున్నెల్లి ప్రతాప్, పాపిజెన్ని వివేకానంద రెడ్డిలు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు చేశారు.

## నిసార్ అహ్మద్ కి హారతులు పట్టి ఆహ్వానించిన మహిళలు

రామసముద్రం మేజర్ న్యూస్ : మండలంలోని కేసి పల్లి పంచాయతీలోని వనగానపల్లి గుంత ఎంబాడి అలాగే రాగమాకులపల్లి, ఊలపాడు పంచాయతీల లోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగిన వైసీపీ అభ్యర్థి నిసార్ అహ్మద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్ళీ రాష్ట్రంలో వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని ఆయన చేసిన సంక్షేమ పథకాలు అమలు ఎలా జరిగాయో ప్రజలందరికీ తెలుసునని, చంద్రబాబు నాయుడు 1000 పథకాలు చెప్పిన రాష్ట్రంలోని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయన తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి మిథున్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్నారు, అలాగే నేను కూడా మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థికి వైయస్సార్ కాంగ్రెస్ తరపున ఫ్యాను గుర్తుపై పోటీ చేయుచున్నాను కనుక రెండు ఓట్లు ఎంపీకి ఎమ్మెల్యేకి కూడా ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట మండల ఎంపీపీ కుసుమకుమారి సింగిల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, ఎంపిపి కుసుమ కుమారి, వైస్ ఎంపిపి వెంకటరమణ రెడ్డి,జయరాంరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,రాధాకృష్ణ రెడ్డి, సుబ్బారెడ్డి,చెంగారెడ్డి, రామసముద్రం సచివాలయ కన్వీనర్ భాస్కర్ ,గోవన్న ,సుజ్ఞానమూర్తి, జిల్లా బిసి వైసిపి ప్రధాన కార్యదర్శి బాలాజీ, శేషు, ,సర్పంచ్ సుబోస్, శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వైసీపీని సాగనంపండి



బ్రహ్మంగారి మఠం మేజర్ న్యూస్ వైసీపీ పాలన సాగనంపాలని మైదుకూరు టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారిమఠం మండలం బోధవాడకి చెందిన వైకాపా సీనియర్ నాయకులు బిజివేముల రామి రెడ్డి, కేశవా నారాయణ రెడ్డి, రామచంద్ర రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, రామ మోహన్ రెడ్డి , నాగి రెడ్డి, వేంకట సుబ్బ రెడ్డి, గాజుల పల్లె విజయ భాస్కర్ రెడ్డి, రామసుబ్బా రెడ్డి, శ్రీరాముల రెడ్డి వారి అనుచర వర్గం మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరినారు. ఈ కార్యక్రమంలో పుట్ట ఆనంద్, పోలిరెడ్డి పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశంలో చేరిన మండలం నరసన్నపల్లె వీవర్స్ కాలానికి చెందినబ(బ్రహ్మంగారిమఠం మండల చేనేత కార్మికుల సంఘం మాజీ అధ్యక్షులు) బండి సుబ్బయ్య దబ్బకుంట్ల సుబ్బయ్య యాదవ్ మైదుకూరు నియోజక వర్గం ఎన్డీఏ కూటమి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం టిడిపి ఇంచార్జి పుట్టా ఆనంద్ యాదవ్. మండల టిడిపి నాయకులు పొలిరెడ్డి. సారె రామానాయుడు. బాల గాని నారాయణ. నాగిపోగు గంగయ్య. సోమిరెడ్డిపల్లి చలపతి పాల్గొన్నారు.

# సంక్షేమ సారధిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందాం

## మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: సంక్షేమ సారధిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామంలో ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అందించి వారు అభివృద్ధి బాటలో పయనించేందుకు దోహదపడిందని. బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేతనందించి ఆర్థికంగా వారి ఎదుగుదలకు సహకారం అందించిన సంక్షేమ సారధి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వెన్నపూస కొత్త మిద్దె విష్ణువర్ధన్ రెడ్డి, వెన్నపూస కొత్త మిద్దె ప్రతాపరెడ్డి, జెల్లామల్లేష్, వెన్నపూస కొత్త మిద్దె చిన్నప్రతాపరెడ్డి, వెన్నపూస ప్రదీప్ కుమార్ రెడ్డి, గజ్జల అంకాల్ రెడ్డి, గజ్జల మహేశ్వర్ రెడ్డి, గజ్జల రవీంద్రనాథ్ రెడ్డి ,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# వ్యక్తికి ఆర్థిక సహాయం



సిద్ధవటం,మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం బొగ్గుడివారి పల్లె పంచా యతీ వడ్డేరు పల్లె గ్రామానికి చెందిన బాల కొండయ్య అనే వ్యక్తి ఇటీవల పక్ష వాతం సోకి కాలు చెయ్యి పడిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకుడు కుప్పాల వెంకటసుబ్బయ్య శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నానని మందుల కొరకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు ఇలాంటివారికి ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో సహాయమందించి బాలకొండయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పేదరిక నిర్మూలనే సీఎం జగన్ లక్ష్యం



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ పేదరిక నిర్మూలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్మని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సోమిరెడ్డి పల్లెలోని ఎత్తపు వారి రిసెప్షన్ కు హాజరయ్యారు. ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి 59 నెలలపాలెంలో అందించిన సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు మరోసారి తిరిగి సంక్షేమ పథకాలు కొనసాగాలన్న వాలంటరీ వ్యవస్థ తిరిగి తీసుకురావాలన్న జగనన్నకు మరోసారి ఆదరించి సీఎం చేసుకోవాలని అవసరం ప్రజలందరిపై ఉందన్నారు అలాగే అలాగే తోట్లపల్లె మఠం పలు గ్రామాలు చెందిన టిడిపి నాయకులు గోవింద పల్లె పోలయ్య అలాగే లెక్కల ఈశ్వర్ రెడ్డి జెడ్పిటిసి రామ గోవిందరెడ్డి ఎంపీపీ వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి లో చేరారు. అనంతరం సోమిరెడ్డి పల్లెలోని మాజీ సర్పంచ్ శ్రీ దేవమ్మ కుమారుడు సుదర్శన్ రెడ్డి నివాసంలో కొద్దిసేపు మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా సొసైటీ చైర్మన్ తిరుపాల్ రెడ్డి. ఎల్లటూరు బ్రదర్స్ ఎత్తపు బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వర్ నర్మద పుష్కరాలలో భక్తులకు అన్నదానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మధ్యప్రదేశ్ రాష్ట్రం మహేశ్వర్ నందు అత్యంత బ్రహ్మాండంగా జరుగుతున్న నర్మద పుష్కరాల సందర్భంగా భక్తులకు ఉచితంగా అన్నదానం చేస్తున్నట్లు ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ మరియు శ్రీవెంకటేశ్వర బ్రాహ్మణ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ నారాయణ మూర్తి,ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ తెలిపారు. ఈ నెల 1వ తేదిన ప్రారంభమైన పుష్కరాలు 12వ తేదీ వరకు కొనసాగుతాయని ఇందులో భాగంగా పాల్గొనే సీనియర్ సిటిజన్లకు భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రోజు వేలాదిగా పుష్కరాలకు హాజరవుతున్న సీనియర్ సిటిజన్లకు,భక్తులకు ట్రస్ట్ తరపున అన్నదానం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్మన్ నారాయణ మూర్తి మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానము గొప్పదన్నారు. ఆకలితో ఉన్న సీనియర్ సిటిజన్లకు భక్తుల ఆకలి తీర్చడం కోసమే ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చి అన్నదాన కార్య క్రమం చేస్తున్నామన్నారు. ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ నర్మదా పుష్కరాలను పురస్కరించుకొని నారాయణ మూర్తి చేస్తున్న సేవలను కొనియాడారు. మంచి పౌష్టిక విలువలతో కూడిన ఆహర పదార్థాలను ఆంధ్రప్రదేశ్ నుండి తీసుకు వచ్చిన వంట వారితో భోజనాలు తయారు చేయించి నారాయణమూర్తి అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని, అందులో తాము పాలుపంచుకోవడం సంతో షం గా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి మరియు 150 ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# నేలకూలిన చెట్టు...ప్రయాణికులకు తప్పని ఎండవేడిమి

పుల్లంపేట,మేజర్ న్యూస్బీ ఉన్నది పాయే ఉంచుకున్నది పాయె అనే సామెత లాగా తయారయ్యింది పుల్లంపేట మండల ప్రజల పరిస్థితి. పుల్లంపేట బై పాస్ లో రాజశేఖరరెడ్డి విగ్రహం పక్కన ఒక పెద్ద చెట్టు ప్రజలకు,ప్రయాణికుల నీడను ఇస్తూ వుండేది. ఇక్కడ ఎలాగో బస్ షెల్టర్లు లేకపోవడం తో ప్రయాణికులు ఈ భారీ చెట్టు కింద నిలబడి బస్ కోసం వేచి ఉండేవారు. దాదాపు ఒక రెండు నెలల క్రితం అక్కడ బస్ షెల్టర్ కట్టాలని నాయకులు, అధికారులు అఘా మేఘాల మీద ఆ చెట్టు ను కొట్టేసారు. కానీ అక్కడ ఇప్పటి వరకు బస్ షెల్టర్ కట్టలేదు. చెట్టు వుంటే బస్ షెల్టర్ కట్టలేరూ అంటూ హడావిడిగా చేసిన వారు ఇప్పుడు చెట్టూ లేక షెల్టర్ లేక ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఎండలు మండిపోతూ ఉండడం, నిలబడడానికి నిలువ నీడ లేకపోవడం తో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

# టిడిపి నుండి 55 కుటుంబాలు వైసిపిలోకి చేరిక



కాశి నాయన మేజర్ న్యూస్ : బద్వేలు వైయస్సార్ సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి సమక్షంలో శ్రీ అవధూత కాశి నాయన మండలం కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీలో గుర్రాల వెంకటరెడ్డితో పాటు తన అనుచరులు 55 కుటుంబాలు బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నుండి వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం జరిగింది. వీరందరిని విశ్వనాథరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ అర్ధరాత్రి అయినా పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిం చేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామన్నారు. అనంతరం కొండ్రాజుపల్లె పంచాయతీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు అడుగడుగునా మహిళలు ప్రజలు నీ రాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో 30 కుటుంబాలు చేరిక



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలోని దమ్మనపల్లె గ్రామంలో శుక్రవారం 30 కుటుంబాలు టీడీపీ ,వైసీపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. దేవా ,శేఖర్ ,సునీల్ తదితరులు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన విజయ జ్యోతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అన్వర్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు సుమంత్ కుమార్,బద్వేలు యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు బాషా, సీపీఐ మండల కార్యదర్శి మస్తాన్ ,సీపీఎం మండల కార్యదర్శి భైరవ ,కేశవ,సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగనన్న గెలుపు కోసం మేమంతా సిద్ధం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఇంటింటికీ జగ నన్న కోసం మేమంతా సిద్ధమని మదనపల్లి మునిసిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం, జగన్ సేవాదళ్ అధ్యక్షులు ముజీబ్,కౌన్సిలర్ బీఏ ఖాజా పేర్కొన్నారు. శుక్రవా రం స్థానిక 18 వ వార్డు సైదాపేటలో ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు విస్తృత ప్రచారం నిర్వహించారు. గడిచిన ఐదేళ్లలో సీఎం జగనన్న చేసిన మేలును మరోసారి ప్రజలకు వివరిస్తూ,వైయస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మదులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. బూత్ స్థాయి కమిటీలతో కలసి ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందిస్తు వైఎస్ఆర్సిపి వచ్చే ఐదేళ్లలో చేసే మంచిని వివరిస్తూ మేనిఫెస్టో అందించి ప్రచారం చేశారు. మునిసిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం,జగన్ సేవాదళ్ అధ్యక్షులు ముజీబ్ మాట్లాడుతూ పేదలే వైఎస్సార్సీపీ స్టార్ క్యాంపె యినర్లని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి మంచి చేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కావున ప్రజలంతా వారికి జరిగిన మేలును గుర్తించి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. మంచి చేసిన పార్టీకి అండగా ఉంటే మరింత మంచి జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు వేసవిలో కొబ్బరినూనె చెప్పులు టోపీ ఇవ్వాలి



సుండుపల్లె, మేజర్‌న్యూస్ : సుండుపల్లి గ్రామ పంచాయతీ నందు తీవ్రమైన ఎండ లో పనిచేస్తున్న కార్మికుల కు కొబ్బరినూనె చెప్పులు టోపీ లు మాస్కులు గ్లోజు లు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నందు జరిగిన కార్మికుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తీవ్రమయిన మండుటెండ లో ప్రజానీకం కొరకు పనిచేస్తున్న వర్కర్లకి మజ్జిగతో పాటు మరికొన్ని కనీస సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శి సురేష్ కి వినతిపత్రం కార్మికులతో కలసి అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు 5 నెలలు స్వచ్ఛ భారత్ కార్మికులకి 2నెలలు పెండింగ్ జీతం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకు అకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వడం తో పాటు ఈయస్ఐ, పి యఫ్ అమలు చేయాలనీ కోరారు. నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు యన్. ఓబులేసు జి. శరమంద బి. కృష్ణయ్య, యం. రాజబాబు జి. వెంకటయ్య ఓబుళమ్మ, అనూసూయమ్మ రామసుబ్బమ్మ యల్లమ్మలు పాల్గొన్నారు..

# జగన్ తోనే సంక్షేమ పాలన..

## "ఇసి దినేష్ రెడ్డి,వేముల మండల కన్వీనర్, జడ్పిటిసి,ఎంపీపీ"



వేముల. మేజర్‌న్యూస్: జగన్ తోనే సంక్షేమ పాలన సాధ్యం అని,ప్రజా పాలన కోసం మరోసారి జగన్ మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించండి అని ముఖ్యమంత్రి భామర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి కోరారు. సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యం అని,ప్రజా పాలన కోసం ప్రతి ఒక్కరూ మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించి ఎంఎల్ఏ గా జగన్ మోహన్ రెడ్డి కి,ఎంపీ గా అవినాష్ రెడ్డి లకు ఫ్యాన్ గుర్తు కే ఓటు వేయాలని ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మండలం లోని వేముల లో ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం ను వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకట నారాయణ, వేముల మండల పరిశీలకులు జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ లింగాల రామలింగారెడ్డి,పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,యువ నాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి,సర్పంచ్ సాకే రామం జనమ్మా,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా,మండల మహిళా అధ్యక్షురాలు పేర్ల రమాదేవి లతో కలిసి చేపట్టారు. ముందుగా వేముల లో మండల మహిళ అధ్యక్షురాలు పేర్ల రమాదేవి,వారి కుమారుడు సదశివరెడ్డి,సర్పంచ్ సాకే రామంజనమ్మ,కో ఆప్షన్ మండి మా పీరా,వైఎస్ఆర్సీపీ నాయకులు బస్ సుబ్బారెడ్డి,ఖలీల్ అధ్వర్యంలో దుష్యలువ పుల మాలలతో ఘన స్వాగతం పలికారు. వేముల గ్రామం లో ఇంటి ఇంటికి తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన తీసుక వచ్చారు అని,అలాగే పులివెందుల నియోజక వర్గం ను పాడ నిధులతో ఎంతో అభివృద్ధి చేశారు అని,రాబోయే కాలం లో ప్రజలకు మరింత సంక్షేమం ను అందిస్తారు అని కావున ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తు పైన ఓటు వేసి వేయించి మరోసారి జగన్ మోహన్ రెడ్డి పాలన తీసుక రావాలి అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి,అవినాష్ రెడ్డి లకు గతం లో కంటే పెద్ద ఎత్తున మెజారిటీ అందించాలని కోరారు. వేముల గ్రామం లో అడుగడుగునా ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి కి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రజా పాలన కోసం మరోసారి జగన్ మోహన్ రెడ్డినీ ఆశీర్వదించండి అని ఓటర్లను అడిగారు, ముందుగా వేముల ప్రధాన రహదారి వద్ద పులివెందుల వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఇంఛార్జి వైఎస్ భాస్కర్ రెడ్డి కి బెయిల్ మంజూరు కావడం తో కేకు కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. . ఈ కార్యక్రమంలో కేకే రెడ్డి,వేముల ఎంపీపీ భర్త చల్లా వెంకట నారాయణ,స్థానిక సర్పంచ్ నాగప్ప,బస్ సుబ్బారెడ్డి, రామ సుబ్బారెడ్డి,వోక్స్ బోర్డ్ సభ్యులు గౌస్ పీర,నాగేష్,ఎంపీటీసీ ఓనిపేంట రామచంద్ర రెడ్డి,వెంకట రామిరెడ్డి,భాస్కర్ రెడ్డి,మున్నెర్,వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,ఎంపీటీసీ బాబ్జన్,మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి,చంద్ర శేకర్ రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి,యువ నాయకులు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, జేసీయస్ కన్వీనర్ వర్ర రవీంద్రా రెడ్డి,ఇసి మహేశ్వర్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,చల్లా సునీల్ కుమార్,రాములయ్య,వేమ నారాయణ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి,లక్ష్మన,శ్రీధర్,నారాయణ స్వామి,వెంకట రమి రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,వంశి,ప్రేమ్ సాగర్,నారాయణ స్వామి,నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమాలను ఏ మాత్రం సహించం

### క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ టి. రమేష్

కడప, మేజర్‌న్యూస్:: ప్రజారోగ్య పరిరక్షణలో అక్రమాలకు పాల్పడే ప్రైవేట్ ఆస్పత్రుల వ్యవహార శైలిని ఎంత మాత్రమూ సహించబోమని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ టి. రమేష్ హెచ్చరించారు. 'తనిఖీలు మరిచారు...' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతి దినపత్రికలో 3.5.2024 తేదీన ప్రచురితమైన కథనంపై ఆయన ఒక ప్రకటనలో స్పందిస్తూ ప్రైవేట్ ఆస్పత్రుల రెన్యూవల్స్, రిజిస్ట్రేషన్లు తదితర అంశాలను తనిఖీ చేసేందుకు డిప్యూటీ డిఎంహెచ్ఓలు వుంటారని, క్రమానుగతంగా వారు తనఖీ చేస్తుం టారని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రైవేట్ వైద్య సంస్థలలో కార్యకలాపాలను అనునిత్యం తనిఖీ చేస్తూనే వుంటారని, ఎటువంటి అక్రమాలైనా ద్రుష్టికి వస్తే వాటిపై వెంటనే తగు చర్యలు తీసుకుంటారని ఆయన వివరించారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా యన్న కథనంపై ఆయన స్పందిస్తూ ఏపీ అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2002 నియమ నిబంధనలకు లోబడి ప్రైవేట్ ఆస్పత్రు లను తనిఖీ చేస్తుంటారని తెలిపారు. అదే విధంగా ఫీజుల వివరాలను ప్రదర్శించని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకుం టామన్నారు. ఏప్రిల్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా డిఎంహెచ్వోలు , వారివారి బృందాలు 618 ప్రైవేట్ ఆసుపత్రుల్ని తనిఖీ చేశారని డాక్టర్ రమేష్ వివరించారు. వైఎస్సార్ కడప జిల్లాలో 83 ప్రైవేట్ ఆసుపత్రుల్ని తనిఖీ చేశా రని ఆయన తెలిపారు. ఆరోగ్య శ్రీ కింద సిజేరియన్ చేసేందుకు ఓ ఆసుపత్రి తిరస్కరించిందన్న అంశంపై...కడప జిల్లా ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ స్పందిస్తూ ఇందుకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని స్పష్టం చేసారు.

# పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి..!

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికోసం కల్పిస్తున్న పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని.. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ల వివరాలను తెలియజేయడమైనదన్నారు.

**5న పోలింగ్ ఆఫీసర్లకు..**

ఎన్నికల విధుల్లో పాల్గొనే పివో, ఏపివో, ఓపివో, ఎంఓ లకు ఆయా నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే ఇతర జిల్లాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి జిల్లా స్థాయి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**6న పోలింగ్ పర్సనల్, అత్యవసర సేవలందించేవారికి..**

పోలీసు పర్సనల్స్, అత్యవసర సేవలందించేవారు, ఇతర ప్రత్యేక విభాగాల (బిఎల్వోలు, ఎస్వోలు, కంట్రోల్ రూమ్ స్టాఫ్, ఆర్వోల ఆఫీస్ స్టాఫ్, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, క్లినర్లు) ఎన్నికల విధులు నిర్వర్తించే వారికి ఈ నెల 6వ తేదీన ఆయా నియోజకవర్గ ఆర్వో ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**6, 7వ తేదీల్లో.. హెూమ్ ఓటింగ్...**

85 ఏళ్ళు పైబడిన ఓటర్లు, మంచానికి పరిమితమైన వికలాంగులు, కోవిడ్ ఎఫెక్టెడ్ ఓటర్లకు ఈ నెల 6, 7వ తేదీల్లో ప్రత్యేక పోలింగ్ సిబ్బంది ద్వారా.. ఇంటివద్దనే హెూం ఓటింగ్ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలో ఓటు హక్కు ఉంటుందో.. ఆయా నియోజకవరా గ్గల ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5వ తేదీ ఉదయం 7 గం ?? నుండి సాయంత్రం 6 గంటలలోపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును విని యోగించుకోవచ్చున్నారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునే ఓటర్లు ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్ రోజున ఓటు వేయడానికి అనర్హులన్నారు.

**పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ వివరాలు**

124 – బద్వేలు (ఎస్.సి.) : జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల, బద్వేలు. 126– కడప : మున్సిపల్ హైస్కూల్, గాంధీ నగర్, కడప. 129 – పులివెందుల : ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అహెూబిలపురం, పులివెందుల. 130 – కమలా పురం: బి.ఎస్.ఎస్.ఎస్. జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలల, కమలాపురం. 131– జమ్మలమడుగు : ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, జమ్మల మడు గు. 132 – ప్రొద్దుటూరు : అన్ని బీసెంట్ మున్సిపల్ (%ూదీవీ%) హై స్కూల్, టి.బి. రోడ్, ప్రొద్దుటూరు. 133 – మైదుకూరు : జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల, మైదుకూరు. ఇతర జిల్లాల్లోని వారికి : జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రం, మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాల, జయనగర్ కాలనీ, కడప.

# జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!

### కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు... 742 ఫిర్యాదులకు 733 పరిష్కారం, రూ.3,93,16,825 ల నగదు, రూ.7,71,25,658 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్

కడప, మే 3 : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 742 ఫిర్యాదులు అందగా.. 733 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 03-05-2024 (శుక్రవారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 742 ఫిర్యాదులు అందగా.. 733 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 9 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. లి సి.విజిల్ ద్వారా మొత్తం 463 కేసులు నమోదు కాగా అందులో 287 నిజనిర్ధారణ కాగా, 173 నిరాధారమైనవిగా గుర్తించడమైనది. లి ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (03-05-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.3,93,16,825 ల మేర నగదు, రూ.7,71,25,658 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 1,227 ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.